Regd·No. H/NL 28

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 16-12-1977

ఫోన్ : 1896
విచ్చేయండి!
వివాహాది శుభకార్యములకు వలయు ప్రెజెంటేషన్ ఆర్టికల్సు లభించును.
జరీనా ఫ్యాన్సీస్
18, వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరి శ్రీరామమూర్తి సంచిక 49

త్వరపడండి
టెలివిజన్ ధరలలో
ఊహించని గొప్ప తగ్గింపు రేట్లు
OLD RATE Rs. 4,300
NEW RATE Rs. 3,600
(టెలివిజన్ మరియు వాటి కావలసిన పరికరములతో సహా)
ఎ. బి. టెలివిజన్
ఎ-9, అరవిందోనగర్, ఫోన్ 66
జిల్లాకోర్టు ఎదుట - నెల్లూరు.

కాంగ్రెస్ చీలిక, మంత్రివర్గం రద్దు- రెండూ తప్పవా?

(మా ప్రత్యేక రాజకీయ విలేఖరి)

మహాప్రవాహంలో నీరు సుళ్ళుగా తిరుగుతూనే ఉంటుంది. చూస్తుండగానే సుళ్ళు కరిగిపోతుంటాయి. కాని ఒక్కొక్కప్పుడు సుడిగుండాలు ఏర్పడి ఈదాలనుకుంటున్న మనుష్యులను, దాటిపోవాలనుకున్న నావలనూ ముంచేస్తాయి. పాపికొండలు మధ్య ఈ దృశ్యాలు సర్వసామాన్యం. సముద్రాలలో కూడా ఈ సుడిగుండాలను పెద్ద పెద్ద స్టీమర్లు తప్పించుకొని పోతుంటాయి. ఎందుకంటే సుడిగుండానికిగల శక్తి చూస్తే తెలిసేదికాదు; దానిలో చిక్కుకున్నాక తెలుసుకొని ప్రయోజనం ఉండదు.

ఈనాడు కాంగ్రెసు సంక్షోభం ఒక సుడిగుండంగా తయారయింది. కాంగ్రెసు అడ్డంగానూ, నిలువుగానూ చీలిపోవచ్చు, విరిగిపోవచ్చు. దేశంలో నలుమూలలనుండి రాజనీతిజ్ఞులు, కాంగ్రెస్ సుడిగుండంలోపడి చీలిపోకుండా కాపాడాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ చీలికను తమ ఆధిక్యత కోరుకొనేవాళ్ళ నాయకత్వస్థాయి కాంగ్రెసు ఐక్యత కోరుకొనేవారి స్థాయికంటే పెద్దది కావడంచేత తప్పదు అనిపిస్తుంది.

కాంగ్రెసును బద్దలుకొట్టాలనుకునేవారు ఇందిరాగాంధి తమనాయకురాలు అంటున్నారు. కాని ఆమెమాత్రం కాంగ్రెస్‌లో ఐక్యంకోసమే కృషిచేస్తున్నామని దేవదే చెపుతున్నారు. కర్ణాటక రాజకీయాల వెనుక ఇందిరాగాంధీ, బ్రహ్మానందరెడ్డి (అధిష్టానవర్గం) ప్రోత్సాహం వున్నదీ తెలిసిపోయింది. కర్ణాటకలో అర్సు, ఆంధ్రప్రదేశ్‌లో డాక్టరు చెన్నారెడ్డి ప్రాంతీయపార్టీలు పెట్టడానికి తహతహ లాడుతున్నారు. చేతులు కాలేవరకు ఎంత వేడిగున్నదీ తెలియదుకదా! ఇందిరాగాంధీ కాంగ్రెసులోనే ఉంటూ తమను వేరేపార్టీ పెట్టుకోవడానికి ఆశీర్వచనాలు ఇవ్వవల్సిందిగా వారు కోరుతున్నారు.

వెంటనే ఇందిరాగాంధి కాంగ్రెసునుండి వైదొలిగి భారత సోషలిస్టు కాంగ్రెసును స్థాపించాలని కొందరు వాదిస్తున్నారు. రాజకీయ యెత్తుగడలలో శ్రీమతి గాంధీ దిట్టవేసినచేయి. రాష్ట్రపతి ఎన్నికలలో సంజీవరెడ్డికి మద్దతు ఇచ్చేవిషయంలో ఆమె ధోరణి ఏమిటో చివరివరకు తెలియనివ్వలేదుకదా! ప్రతిపక్షంకు తను ఏమిచేయబోయేది తెలియనివ్వకూడదు, తను చేయబోయేది వారు వూహించుకుంటూ తప్పులు చేస్తు దొర్లించేనదే ఆమె వ్యూహం.

ఇప్పుడుకూడా అదే ఆమెధోరణిగా కనపడుతోంది. ఇప్పుడు జరుగుతున్నది కాంగ్రెసులో అంతర్యుద్ధం. బయటి ప్రపంచంలో జనానికి సంబంధించినదికాదు. ఇంతవరకు కాంగ్రెస్‌లో ఎన్నోసార్లు ఇటువంటి అంతర్యుద్ధాలు జరిగాయి. సంస్థనుండి బయటికి పోయినవారు నిలదొక్కుకున్నవాళ్ళు లేరు-వారు తమ పొయ్యిలు వేరే పెట్టుకొన్నా వారితోనే ఆ పొయ్యిలు చల్లారిపోయాయి. గోఖలే, తిలక్, ఎమ్. ఎన్. రాయ్, బోసు, నిజలింగప్ప బృందం ఈ కోవకుక్రింద వచ్చేవారే. మరి శ్రీమతి గాంధికూడా ఆతప్పు చేస్తారా? రష్యాలో ట్రాట్స్కీ ఏమయాడు?

కాంగ్రెసు అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి హైదరాబాద్ వచ్చారు. రాజీనామాచేసిన అసమ్మతి మంత్రులు ముగ్గురూ ఢిల్లీవెళ్లారు. కర్నాటక రాజకీయాలకు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు 'మందు' ఢిల్లీలోనే లభ్యమయేట్లు వుంది. రాజీనామా చేసిన మంత్రులు జనతాలోనే చేరడం ఖాయంలా కనపడుతుంది. దీనంతటికీ సంధానకర్త సంజీవరెడ్డి అంటున్నారు. జనతా అగ్రనాయకులు రాష్ట్ర కాంగ్రెసునుండి చీల్చాలని, తర్వాత కాంగ్రెసును వ్యవస్థాపరంగా బలహీనపర్చాలని తాపత్రయ పడుతున్నారు. కాని ముసలం వచ్చి కాంగ్రెసు వారిని కాంగ్రెసువారే పొడుచుకోవలనుకుంటే తామెందుకు తొందరపడాలని చూస్తూ గట్టున కూర్చున్నారు.

ఇందిరాగాంధీ కాంగ్రెసులోనేవుండి పోరాటం సాగించాలనుకుంటేనేమి, వేరేపార్టీ పెట్టాలనుకుంటే అందులో చేరడానికి మరికొందరు మంత్రులుకూడా రాజీనామాలివ్వవచ్చునని ఊహాగానాలు వున్నాయి. బలహీనవర్గాలు, వెనుకబడిన తరగతులకు సంబంధించిన మంత్రులు వీరందరూ, నరసప్ప, శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య, రాజారామ్ ప్రభృతులు అరడజను ఈ లిస్టులో వుండవచ్చు.

ఈలోగా అటు కర్నాటక అసెంబ్లీ ఇటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు తేదీలు నిర్ణయమయినాయి. ఎన్నికలు జరగాల్సిన నాలుగు రాష్ట్రాలలో జనవరి మొదటివారంనాటికి రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టడానికి అన్నిరంగాలు సిద్ధమయాయి అంటున్నారు.

కాంగ్రెసుపార్టీలో లుకలుకలు హెచ్చుగా కాగల కార్యం గంధర్వులే పూర్తిచేసినట్టు అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలు జరుగుతాయా? ఊహకుకూడా అందడంలేదు పరిణామాలు ఎలాగు వుంటాయనేది.

ఏమయినా కొత్తసంవత్సరం తొంగిచూస్తున్నది కనుక ఆనాటికయినా ఈ "వరాల యుద్ధం" అంతంకాగలదనే ఆశ వుంది. ఉరుకుతున్న గుర్రాలు అర్సును, చెన్నారెడ్డిని అదుపులో పెట్టడం శ్రీమతి గాంధీకి తెలుసు. ఈ రోజున కాంగ్రెసు చీలితే ఇంతవరకు జనతాపార్టీని విబ్బాం

—తరువాత 7 వ పేజీలో

ఢిల్లీవార్త కూడా ధృవీకరిస్తున్నది!

"ఈ మంత్రివర్గం జనవరి 15 కు దిగిపోవచ్చు" అని, ఢిల్లీ నుండివచ్చిన ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుని జాబులోని ఒక వాక్యం. అంటే వెంగళరావు మంత్రివర్గం రద్దుచేయబడి, రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టబడుతుందనే మాట ఇక్కడేకాదు, ఢిల్లీలో కూడా వ్యాప్తిలో వున్నదన్నమాట. తుపాను పీడిత ప్రాంతాలను చూడవచ్చిన జనతాపార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఏనాడన్నాడో, అనాడే రాష్ట్రపతిపాలన తప్పదని అనుకొన్నదేగదా!

LEONARD
REFRIGERATORS
Mfd. by :
Kelvinator of India



LATEST MODELS
286 Lts. & 165 Lts.
(with automatic deefroste system)
Also available :
135, 90 & 65 Litres
30-12-77 తేది వరకు
ప్రతి "లియోనార్డ్" రెఫ్రిజిరేటర్ కొన్నవారికి రూ. 450 లు విలువచేసే వోల్టేజి స్టెబిలైజర్ ఉచితముగా యివ్వబడును.
Air Frige
Stockists for BLUE STAR Products
Jonnalagaddavari Street
TRUNK ROAD
(Near Radha Cine Theatre)
NELLORE-1
Specialists in Repairing & Servicing of all kinds of Refrigerators, Air Conditioners, Bottle Coolers.. and Deefreezers.

ABCOY
బుల్ డోజర్లు
(క్రేన్స్, టిప్పర్స్ వగైరా బాడుగకు యివ్వబడును.
వి. గణేశ్వరరావు
C/o. ఎ. రామకృష్ణరావు, 16/804, రాయాజీవీధి
నెల్లూరు-524001.

త్రిశంకు స్వర్గంలో కాంగ్రెస్!

ఐక్యత కుదరడంలేదు- చీలిక రావడంలేదు!

పార్లమెంటు జరిగినా, ప్రధాని నేపాల్ పర్యటించినా, ఉపఎన్నికలు వచ్చినా ఏదీ ఉత్సాహాన్ని కల్గించడంలేదు; కాంగ్రెస్ కమ్యూలాడకే ప్రజలు, అంటే పత్రికా పాఠకులు ఏదైన కాలక్షేపవు వస్తువుగా వస్తున్నది. నిజంలో కూడా, జరుపుతున్న విచారణలు మినహాయిస్తే, జనతా ప్రభుత్వం ప్రజల్లో ఏమాత్రం ఉత్తేజాన్ని కల్గించలేకపోతున్నది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం, కాంగ్రెస్ కంచుకోటను బ్రద్దలు చేసి అధికారానికి వచ్చిన ప్రభుత్వం ప్రజల్లో ఎంతటి ఉత్సాహాన్ని, ఆశాభావాన్ని కల్గించాలి? దాని విధానాలు కాని, వైఖరికాని, నడతకాని, నాయకత్వకాని ప్రజలను ఏమాత్రం కదిలించలేక పోతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం, కోర్టులకు స్వతంత్రమిచ్చాం, ప్రజలకు స్వేచ్ఛనిచ్చాం, కాంగ్రెస్‌వాళ్ళ మీద విచారణ జరుపుతున్నాం, నిందితులను శిక్షిస్తాం అనేమాట పాడిపళ్ళదాసరి పాటైపోయింది. వీళ్ళ కార్యక్రమమంతా ఇదేనా అనే నిస్పృహ, నిరుత్సాహం ఎక్కడలా ద్యోతకమవుతున్నది. జనతా

ఈవారం విశేషాలు

ప్రభుత్వంకాని, పార్టీకాని ప్రజల మీద ఒక ముద్ర వేయలేకపోవడమే, కాంగ్రెస్ రాజకీయాలపట్ల ప్రజల అనురక్తికి కారణమా? ప్రజల దృష్టిని సరికొత్తమార్గంవైపు మళ్లించలేకపోవడమే, కాంగ్రెసు మరపించే పాత్రను జనతాపార్టీ నిర్వహించలేకపోవడమే ఈ పరిస్థితికి కారణమా? దేశనాయకత్వానికి నాగినదనే భావాన్ని, విశ్వాసాన్ని కల్గించలేకపోవడమే కారణమా? కారణం ఏదో కాని, కాంగ్రెసుమాత్రం ప్రజల మానసాల నుండి పోలేదు. కాంగ్రెసు రాజకీయాలపట్ల ప్రజల అనురక్తి అదే కారణమనుకుందాం!

కాంగ్రెస్ ఈనాడు త్రిశంకుస్వర్గంలో వ్రేలాడుతూంది. నాయకులలో ఐక్యత కుదరడంలేదు; ఇదిగో అదిగో అనడం కాని చీలిపోవడమూ లేదు. దావకుండా ప్రతిక్కుండా కాంగ్రెసువాదులను వేధిస్తున్నది, దేశాన్ని పీడిస్తున్నది!

—తరువాత 8 వ పేజీలో



మీ పిల్లలకు అవసరం పుష్టికరమైన ఆహారం మీ పైరుకు అవసరం విజయ్

పిల్లలాగానే మీ పైరుకూడా ఆరోగ్యంగా పెరగాలంటే సరియైన పోషణ అవసరం. అందుకే నత్రజని, భాస్వరం, పొటాష్‌లను తగిన మోతాదులో పంటలకు వేయాలి. మీ పంటల నుండి అధికదిగుబడి పొందటానికి విజయ్ కాంప్లెక్స్, విజయ్ యూరియాలను ఎన్నుకోండి.

నెల్లూరు జిల్లాలో పండించే వరిపంటకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లు సరియైన పాళ్ళలో వున్న విజయ్ 17-17-17 వాడి ఎక్కువ లాభాలు పొందండి.

నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులు ఆసియాలో పెద్దది అధునాతనమైన వాటిలో ఒకటైన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో తయారవుతున్నాయి. విజయ్ ఎరువుల గురించి పూర్తివివరాలకు ఈ క్రిందివారిని సంప్రదించండి:

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, కాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028

VIJAY
MADRAS FERTILIZERS





MFL/1503

మాటకచేరి

కాలేజిల్లో సంక్షోభం- జవహర్‌భారతి నిర్వేదం!

ఏ కాలేజిస్థితిచూసినా 'ఏమున్నది గర్వకారణం?' అని నిరాశ చెందక తప్పడంలేదు. పైకి గంభీరంగా కనబడుతున్నా, హెచ్చుతక్కువ అన్నికాలేజీల పరిస్థితి లోన లొటారంగానేవుంది; 'పొట్ట విప్పిచూడ...' అన్నట్లేవుంది. వెంకటగిరి 'సర్వోదయ' విషయమే చూడండి ఒకో ఆదర్శవంతంగా మార్గదర్శకంగా

'గోపి'

నడవగలదని ఆశించాం. కానీ కడకు పాలవర్గంలో చీలికలు కీచులాటలు సిగపట్లగోత్రాలదాకాపోయి, గత్యంతరంలేక ప్రభుత్వాన్ని 'ఆదుకోవాదాసజా' అనవలసి వచ్చింది. ఈ ప్రయివేటుకాలేజీలనన్నిటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని; అవి ప్రయివేటు కమిటీలు గిరిచీలనంతవరకే పనికర్లనే మన కాలేజీలు భ్రష్టుపట్టిపోతున్నాయని; ఈ 'దళారీ' ప్రమేయమే లేకుండా, కళాశాలలన్నీ ప్రభుత్వాధీనంలో ప్రత్యక్ష నిర్వహణలో ఉండాలని ఈ కాలమిస్టు ఉద్దేశం. ఇదేళ్ళ ఎన్నో కళ్ళు మూసుకొని గడిస్తేదాలు, ప్రభుత్వంనుండి ముల్లా' వచ్చిపడ్తుంది, అసామ్యుతో సొంత చేసు గివచ్చేరనే ఆశ్యాసతో ఎందరు మరగ్గులు స్థాపించలేదు కాలేజీలు, అప్పుడు ఇనుమ అరుదేశారట. దాంతో సర్వోదయ కాలేజివంటి స్థితి ప్రామతుగల్గిన కాలేజీలుకూడా దిక్కుకోవని స్థితిలో దిక్కుతున్నాయి సర్వోదయకాలేజి లెక్చరర్లకు రెండు నెలలుగా జీతాల్వలేదంటే; వారు రోజూ మాపో నమ్ముకు దిగడానికి సిద్ధమయ్యారంటే, కొందరు 'పెద్దలు కలుగజేసుకుని, వారిని ఆవిమాలి ఇవ్వగింది సదరు ప్రభుత్వం నిర్ణయించజేయాల్సి

—తరువాత 10 వ పేజీలో

మంత్రివర్గం రద్దు బాధితులకుద్రోహం!

కృష్ణ గుంటూరుజిల్లాలు తుఫాను ఉప్పెన ప్రళయాలకు గురైన నెల రోజులు కావస్తున్నది. ఇప్పటికి రక్షణ, సహాయకచర్యలు పూర్తికావస్తున్నాయని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. కావస్తున్నాయన్నారేకాని, పూర్తిఅయ్యాయని చెప్పలేదు. రక్షణ, సహాయక చర్యలంటే బాధితులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడం, వారికి తాత్కాలికంగా తిండి, నీడ తదితర వసతులు కల్పించడమన్నమాట. ఈ రెండుపనులకే నెల రోజులు పట్టిందంటే; ప్రభుత్వ చలాకీగా కాకుండా అనేక్యాకమైన స్వచ్ఛంద సేవాసంస్థలు ముమ్మరంగా రాత్రి పగళ్ళు అవిశ్రాంతంగా పాల్గొంటే! ఇంతకాలంపట్టిందంటే,ముఖ్యంగా దివిసీమ ఎంతదారుణ పరిస్థితుల్లో వుండిందో వూహించుకోవచ్చు ఈనాటికి చెదురుమదురుగా ఒకటి అర మనుషుల శవాలు, పశువుల కళేబరాలు కనిపిస్తున్నాయంటే, ప్రకృతి కల్గించిన మారణహోమం ఎంతఘోరమైనదో వినితమవుతుంది. ఏమైతేనేమి నిస్సహాయకరమైన పరిస్థితులు, విమర్శలు విదలకొట్టుకూడా తుఫాను బాధితుల రక్షణలో, సహాయకచర్యలలో రాష్ట్ర ప్రభుత్వం గర్వకారకంగా పని చేయగలిగింది.

వివిధ సహాయక కేంద్రాలలో తలదాచుకున్న బాధితులు క్రమక్రమంగా తమ స్వస్థానాలకు తరలిపోతున్నారు; ఇప్పటికిదాదాపు ఎనభైశాతంమంది శిబిరాలను వదలిపోయారట. ఇక కొద్దిరోజుల్లో శిబిరాల అవసరం తీరిపోవచ్చు. ప్రభుత్వ యంత్రాగానికికూడా, తదనంతర కార్యక్రమాలు, అంటే బాధితుల పునరావాస పునర్నిర్మాణ కార్యక్రమాల మీద దృష్టి కేంద్రీకరించుటకుపూర్తిగా అవకాశం కలుగుతుంది. పునరావాస కార్యక్రమానికి ఇరవైయైదుకోట్ల రూపాయలు కేటాయించామని, ఈ కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా వుంటుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు.

సహాయక శిబిరాలనుండి స్వస్థలాలకు పోతున్న ప్రజలకు అక్కడేముంది? ఇల్లులేదు, ఇల్లో అప్పులులేవు, కుండ లేదు, వడ్లలేదు. వండుకోడానికి పొయ్యిలేదు, ఎద్దులులేవు, నాగలిలేదు, సేద్యం చేసుకోడానికి పొలం అనువుగా లేదు, నేసేత కార్మికులకి మగ్గం లేదు, మత్స్య కార్మికులకి వలలేదు. వ్యవసాయ కూలీకి పనిలేదు...ఎవ్వరికీ ఏమీలేదు; శోక పరితప్త హృదయాలతో, జీవచ్ఛవాలుగా శూన్యంలోకి ప్రవేశించినట్లే వుంటుంది వారి స్థితి. అన్ని విధాల చితికిపోయి దిక్కుతోచని ఆ దీనజనానికి ఓదార్పు కావాలి; వారు తిరుగా తమవృత్తుల్లో, తమ పనుల్లో కుదురుకోవడానికి ప్రత్యక్షంగా అనుభవించిన పీడకలను మరచిపోవడానికి తగిన వాతావరణం కావాలి. తాము ఒంటరివారంకామని, నిస్సహాయులంకామనే మానసిక స్వస్థత వారికి దక్కాలి. ప్రభుత్వము, స్వచ్ఛంద సేవాసంస్థలు యిచ్చే చేయూత, చేసే సహాయంమీద వారు మామూలు జీవితాలు ప్రారంభించడం ఆధారపడివుంటుంది.

ఈ శతాబ్దంలో ఎరుగని ఈవిపత్తునుండి ఆ ప్రజలు కోలుకోవాలంటే సామాన్యవిషయంకాదు. అది ఒకటి రెండు నెలలలో సాధ్యమయ్యేదికూడాకాదు. తక్కువకాల, దీర్ఘకాల ప్రణాళికలతో, ఆ ప్రణాళికలను సమర్ధంగా అమలుజరిపే ప్రత్యేక యంత్రాంగంతో, మెరుగైన మూడు సంవత్సరాల ప్రణాళికతో పునరావాస, పునర్నిర్మాణకృషి అమలుజరగాలి. ఉప్పెనలో పేద ధనికుడు ఒకటే అయ్యారు. సహాయక చర్యలలోకూడా అతేడాలేకుండా సహాయం జరగాలి. పూరికొంపలు కాకుండా, వారికి ధైర్యంకల్గించే గట్టి ఇళ్ళు; ప్రమాదాల్లో ప్రాణాలుకాపాడుకోవడానికి పెద్దకాంక్రీటుభవనాలు; వ్యవసాయ పునరుద్ధరణకు, ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక సహాయాలు; చేతివృత్తులవారికి తగిన సదుపాయాలు వగైరా శాశ్వతోపకారాలు జరగాలి. అర్థికంగా, మానసికంగా దెబ్బతిన్న ఆ ప్రజల నెత్తిన ఋణభారాన్ని ఎక్కువ మోపకుండా, వుచితంగా సాధ్యమైనంత ఎక్కువ సహాయం చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టినా ఇతర జిల్లాల ప్రజలు ఏమీ అనుకోరు.

ఇటువంటి సందర్భాలలో ప్రభుత్వమే కాదు, ప్రజలందరూ యథాశక్తి ముఖ్యంగా సంపన్నులు వుదారంగా ముందుకురావాలి. రాష్ట్రంలోని ధనికులు ఎవరంతటవారు దివిసీమలో ఒక్కో పేదకుటుంబానికి ఒక్కో గట్టి ఇల్లు కట్టించి,భవిష్యత్తులో వారు నిశ్చింతగా జీవించే అవకాశం కల్పించడం ఎంత అభిలషణీయం? అంతమంది భాగ్యవంతులు మనకులేరా? ఉన్నారు; కానివారిలోని మానవత వెల్లువెత్తాలి!

నెలరోజులు గడుస్తున్నా, ఈ పరిస్థితిని రాజకీయ స్వార్థాలకు వుపయోగపెట్టుకునే ప్రయత్నం విరమింపబడలేదు. ముఖ్యంగా జనతాపార్టీవారు ఇదే అదనవన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వెంగళరావు ప్రభుత్వంపొందే సహాయక చర్యలు సక్రమంగా జరగవట. జనతా నాయకులు బాధితుల పట్ల

జనార్దన్‌ రైతు

మాటలలో కనబరచే సానుభూతిని చేతలలో చూపలేకున్నారు. సహాయక చర్యలకు కేంద్రజనతా ప్రభుత్వం ప్రణాళికగా మొత్తం వంద అడ్వాన్సుగా 75 కోట్లు ఇచ్చిందంటే ఏమనుకోవాలి? ఈ సమయంలో వెంగళరావు ప్రభుత్వాన్ని తొలగిస్తే, బాధితులకుద్రోహంచేయడమే అవుతుంది. గవర్నరు పాలనంటే అది కార్ల పెత్తనమే ప్రజాప్రభుత్వం అధికారంలోవుండి అజమాయిషీ చేస్తుంటేనే అవినీతికి పాల్పడినారని 23 మంది వుద్యోగులను బర్తరఫ్‌చేశారు. అంతా వారిరాజ్యమే అయితే ఏట్లావుంటుందో వూహించండి. అందువల్ల బాధితులకొరకైనా వెంగళరావు ప్రభుత్వం వుండితీరాలి! ★

మనజిల్లా విరాళాలకు శాశ్వతరూపం ఉండాలి!

ఉప్పెన ఉపద్రవానికి గురైన ప్రాంతాలకు సహాయం అందించడానికి అందరూ ముందుకొస్తున్నారు. నిరుపేద సైతం తన స్వల్పార్జనలో ఎంతో కొంత తుఫాను బాధితుల సహాయార్థం యివ్వడానికి సిద్ధపడుతున్నాడంటే, దేశ దేశాలనుంచి ప్రభుత్వాలేగాక, సేవాసంస్థలు కూడా ధన సహాయం కుమ్మరిస్తున్నాయంటే, మానవత్వమన్నది ఇంకా ఇంకిపోలేదని, తోడిమానవుణ్ణి ఆదుకోవాలనే సహృదయం స్నేహభావం ఇంకా ఇగిరిపోలేదనే నమ్మకం ధృవపడ్తుంది.

నెల్లూరుజిల్లాకూడా తఫాను నిధిసేకరణలో ముందంజ వెయ్యకపోయినా, వెనకబడి పోలేదు. ఇంకా వసూలు కావడానికి ఆస్కారం ఉంది. 16 లక్షల జనాభా గల్గిన ఈ జిల్లాలో తలాపావలా యిచ్చినా 4 లక్షలు వసూలవుతాయి. ఐనా ఇప్పటికింకా రెండు, రెండున్నర లక్షలు మించినట్టులేదు – అన్ని వసూళ్ళు కలిపి! ఇందులోసామాన్యుల విరాళాలే ఎక్కువగా ఉన్నాయి. ధనికులలో ఇంతదాకా కదలిక వచ్చినట్టులేదు–మీరు ఎన్ని పొడుపులు పొడిచినా!

ఏమైతేనేం, తుఫాను బాధితుల నాదుకోవడంలో మన వంతుకూడా ఉంది. ఐతే మన జిల్లాలో వసూలయ్యే డబ్బు సముద్రంలో ఇసుక కలిపినట్టుగాకుండా, ఏదైనా శాశ్వతంగా నిలిచిపోయేదానికి ఉపకరిస్తే బాగుంటుంది. 4 లక్షలే గనక

జనవాణి

వసూలైతే ఒకగ్రామాన్నితీసుకొని, అందులోని వారందరికీ 'తుఫాన్ రూఫ్' ఇళ్ళు కట్టించి యివ్వవచ్చు. ఆ గ్రామానికి 'సింహపురి' అని నామకరణం చెయ్యవచ్చు. లేదా పదివన్నెండుగ్రామాల్లో కమ్యూనిటీహాళ్ళు ఇటువంటి ఉపద్రవాల్లో రక్షణ శిబిరాలుగా ఉపయోగపడ్తాయి. ఆ హాళ్లకు కూడా సింహపురి సామాజిక కేంద్రాలని పేరు పెట్టవచ్చు. అదీగాకపోతే పదివన్నెండు గ్రామాల్లో మంచి పాఠశాలా భవనాలను నిర్మించి యివ్వవచ్చు.

ఏది చేసినా మనం చేశామన్న తృప్తి, ఇది మనవంతు విరాళం అన్న గుర్తింపు, మన సహాయంవల్ల ఇది ఏర్పడిందన్న సంతోషం మనకు మిగలాలి. ప్రతిజిల్లా కూడా ఇదేవిధంగా భావించి, శాశ్వత నిర్మాణాలకు పూనుకొంటే మంచిది.

జిల్లాలో కాంగ్రెసువారు, జనతావారు, అఖిలపక్షసంఘంవారు, ఇంకా ఇతరులు విరాళాలు వసూలుచేస్తున్నారు. కలెక్టరుకు ధారాప్రవాహంగా విరాళాలు వస్తున్నాయి. అన్నికలిపి, అందరూకలిసి, కలెక్టరుకు చేరిన విరాళాలనుకూడా కలుపుకోడానికి ప్రభుత్వంనుండి అనుమతిపొంది ఏదైనా శాశ్వతంగా ఉండేవిధంగా ఆ నిధిని వినియోగించడం బాగుంటుంది. పెద్దలు ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. వినదగు నెవ్వరు చెప్పిన...

—ఒక పాఠకుడు

★

సంపన్నులేమయ్యారు?

నెల్లూరుజిల్లాను అంధకారంలో ముంచి అగాధంలో పడవెయ్యాల్సిన పెనుతుఫాను, ఎట్లనో మనకుతప్పిపోయి కృష్ణ, గుంటూరు జిల్లాలను ముట్టడించింది. కృష్ణా గుంటూరు జిల్లాల దయనీయ గాథలనువిని చెమర్చని కళ్ళులేవు, చెదిరిపోని గుండెలేదు. చేతనైనసహాయం చెయ్యడానికెవ్వరూ వెనకాడడంలేదు. పసిపిల్లల మొదలు కాలేజి విద్యార్థులదాకా, చిన్న ఉద్యోగి మొదలు గజిటెడాఫీసరు వరకు, ఇంకా చిన్నచిన్న వ్యాపారులు, సంస్థలు–అన్నీ, అందరూ తమ విరాళం అంతో యింతో యిస్తున్నారు. కానీ నిరుపేదలతోపాటు ధనాఢ్యులకుకూడా పేరెన్నికగన్న ఈ జిల్లాలో ఇంకా సంపన్నులలో కదలిక రాకపోవడం ఆశ్చర్యాన్నేకాదు, విచారాన్నికూడా కల్గిస్తూంది.

తుఫాను నష్టానికి గురైన ప్రాంతాల్లో పేదసాదలు సహాయానికెదురు చూడడం సహజం. కానీ మధ్యతరగతికి చెందినవారు కూడా ఆశగా ముందుకొచ్చి, చేయిచాచి చెయ్యిజాపడానికి సిద్ధపడడంచూస్తే ఎవరికైనా గుండె నీరవుతుంది. ఎంత హృదయవిదారక స్థితిలో వుండడంవల్ల ఆ విధంగా యాచనకు దిగుతున్నారా అని ఆశ్చర్యం కల్గుతుంది. ఎన్నో గ్రామాల్లో ఈనాటికీ తాగడానికి నీళ్ళులేవు. పంటలన్నీ బుగ్గిపాలయ్యాయి. పచ్చదనమన్నది కలికానికైనా కూడాలేదు. పచ్చని కాపురాలను చిచ్చుపెట్టుకునే దుర్దశకు దిగజార్చి తీరని శోకం. ఎవరు ఏమి తెస్తారా–అని ఎదురుచూడ్డమే వారి నిత్యకృత్యమైపోయింది. ప్రభుత్వం నుంచి అందేసాయంకంటే స్వచ్ఛందసేవా సంస్థలిచ్చే సహాయమే సద్వినియోగమవుతున్నట్లుంది.

ఎవరికి నచ్చినా నచ్చకపోయినా, ఒక్క

—కొరకు 12 వ పేజీలో

డిసెంబరు 18 తేదీ మధ్యాహ్నం 12 గంటలకు
నెల్లూరు అనిత థియేటరునందు
—తుఫాను బాధితుల సహాయార్థము—
నీల్ కమల్
హిందీ
కలర్ చిత్రము ప్రదర్శిస్తున్నాము.
కనుక సింహపురి ప్రజలు ముందుకువచ్చి టిక్కెట్లు కొని
తుఫాను బాధితులకు సహాయపడవలసినదిగా కోరుతున్నాము.
భారత ఆహారసంస్థ రిక్రియేషన్ క్లబ్,
నెల్లూరు విభాగము

ఇండియాలో ప్రసిద్ధిచెందిన
ఏషియన్ పెయింట్సు కంపెనీవారి అవ్‌కో పైట్
యెనామిల్స్ వగయిరా అన్నియు కంపెనీ రేట్లపైన
10 శాతం డిస్కౌంటు ఇవ్వబడును
కావున
గృహ యజమానులు, కాంట్రాక్టర్లు, సయిన్‌బోర్డు ఆర్టిస్టులు,
లారీ బాడీ ఆవరేటర్లు
యీ అవకాశమును ఉపయోగించుకొనగలరు.
ఇంకా యిండ్లకు పనికివచ్చు సామానులన్నియు
సరసమైన ధరలకు లభించును.
ఇనుములు రకాలు హోల్‌సేల్‌గా విక్రయించబడును.
ఎక్కువ వ్యాపారం, తక్కువ వలాభం మా ఆశయం.
మాదాల బాలతిమ్మయ్య
హార్డ్‌వేర్ పెయింట్సు మర్చంటు
PHONE : 547
సంతపేట - నెల్లూరు.

ప్రకృతి విలయం– కవుల హృదయస్పందనం

డాక్టర్ అయ్యపద

ఆరోజు శనివారం—
దివిసీమలో వరదలు వాయువులుంటగా
ప్రళయహేల జరుపుతున్నరోజు
నెల్లూరునగరంలో–అపురూపంగా దొరికే
ఆ అందమైన వాతావరణాన్ని,
వరవశించి నేనిక్కడ కవితల్లుతున్నరోజు!
వృతాశేబరాలు కుప్పతెప్పలుగా,
అక్కడ దొర్లుతున్న క్షణం!
ఇక్కడ గుంపులు గుంపులుగా
సినిమాచూస్తున్న జనం!
అందులో నేనో,ప్రాణమున్న శవం!
జలశ్మశానంలో జనసత్వాలుడిగిన ఆరాత్రి-
పెరగుతూండట నీటిమట్టం,
ఓతల్లి ఎక్కుతూండట ఇంటిపైకప్పు-
చంకలోచంటిపిల్ల గుండెలో
మృత్యుభయం.
ఇంతలో రాగాలో ండట అదృష్టపు
పసిగుడ్డు తల్లి దురదృష్టానికి వదిలేసి!
తనగర్భంలో శిశువును రక్షించుకోడానికి
స్వేద్యారాలు మూగబడ్డ,
స్తంభించిన ఆకాశరాత్రి, ఆతల్లి
కన్న కన్నీటిని కలుపుకొని
మరో అడుగు పెరిగిందట నీటిమట్టం.
మిగిలిపోయింది ట మరో శతవృద్ధురాలు
సంతతి కొల్పోయి ఏకాకిగా,
రాళ్ళు... బండలు కరుగుతున్నాయి,
చూచిచూచి, ఆ కరుణామయగాథలకు,
కానీ అగాథంవెనక వ్యధితులకోరకు
దండేవనాన్ని,
నాస్వప్రయోజనాలకోరకు వాడుకుంటే
నా మానవత్వం అప్పుడైనా వగిలి
ప్రవహించకపోతే,
ఓ రాయీ! నీకంటె నే నెంత అధముణ్ణి!

*

ఊరుబిండి సుబ్రహ్మణ్యశాస్త్రి

స్వర్గంలో చేరిన నా సోదరులారా!
తప్పనిసరియాత్రలో కదలేరారా?
మరణించిన మీరంతా మట్టిగలిసి
తరతమాలు లేకుండా, దివిజేరారా?

దుర్గతిపాలై బ్రతికిన దుఃఖితులారా
శూన్యంలోదిక్కి మీరు శోకించేరా!
దైన్యంలో కుమిలి కన్నీ కూలుతున్నారా!
జీవచ్ఛవముల పోలిక భావించేరా?

తల్లి దండ్రి చెల్లి తమ్ముళ్ళంతా
పెళ్ళాం పిల్లలు మిత్రులు బంధువులంతా
ఎందరెందరేమైరో! అసలే లేరో!
దిక్కుతోచకుండా పెనుదిక్కులైద్దారా!
తృటిలో ఉప్పెన మిము తుడిచేసిందా!

సోదరులారా, శోకించకండి
దుఃఖితులారా, ధీరులుకండి!
ఇంకా మేమున్నామని గుర్తించండి,
కర్తవ్యము నెల్లప్రజలు గమనించేరండి
మీ సాయంకోస మిదిగో వచ్చేమండి,
మళ్ళీ వికసించెడి దశ వచ్చేనండీ!

★

శిద్దంశెట్టి రామసుబ్బయ్య

తుఫాను...తుఫాను...పెనుతుఫాను
తెలుగు తల్లిబిడ్డల తల్లడిలజేసిన
పెనుతుఫాను
భరతావనికే అన్నపూర్ణవు
ఆంధ్రమాతా నీవు
భరించరాని యిడుములు కలిగినవా నీకు!
నవంబరు పందొమ్మిది
నమ్మకద్రోహదినమా నీకు
నరజాతులను కోరిన ఘోర
కలిదినమా నాడు

అదిమహాప్రళయం...అతిభయంకరం...
అది పెనుతుఫాను...అతి దారుణం...
అది అతి కఠోరదినం...
అది కాళరాత్రి భయానకం...
ఈ మానవ చరిత్రలో మలినమైన
మురికి దినం
ప్రళయప్రభంజనంతో
ప్రకృతి విలయతాండవమే చేసిందా!
ఒకటా...? రెండా...?
ముప్పదివేల నిండుప్రాణాలను
బలిగొన్న జలప్రళయం మహాప్రళయం

–తరువ 11 వ పేజీలో

పయనిస్తున్న పారిశ్రామిక రథం

అన్నపూర్ణగా ప్రసిద్ధిచెందిన ఆంధ్రప్రదేశ్ గత రెండుదశాబ్దాలలో సాగిన అవిరళ కృషి. ఫలితంగా పారిశ్రామిక రంగంలోకూడా ఎంతో ముందంజ వేస్తున్నది.

పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన సహజవనరులతోపాటు సహృదయతకూ, కార్య దీక్షకూ పేరుపొందిన కార్మికులతో విలసిల్లుతున్న ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్, ప్రైవేటు రంగాలకు సంబంధించిన అనేక సంస్థలు నెలకొల్పబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్ అవతరించేనాటికి, అంటే 1956 లో 63 కోట్ల రూపాయల పెట్టు బడితో కేవలం 45 భారీ, మధ్యతరహా పరిశ్రమలు వుండగా ఒక్క గత రెండేళ్ల కాలంలోనే 620 కోట్ల రూపాయల పెట్టుబడితో 150 పారిశ్రామిక సంస్థలు స్థాపించడానికి లైసెన్సులు మంజూరుచేశారు. వీటిద్వారా 45,000 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. దీనినిబట్టి పారిశ్రామిక రంగంలో సాధించబడ్డ సర్వతోముఖ ప్రగతిని అంచనావేయవచ్చు.

ప్రోత్సాహాలూ, దక్షత కలిగిన పారిశ్రామిక వేత్తలను నేడు ఆంధ్రప్రదేశ్ ఆహ్వానిస్తున్నది.

డైరెక్టరు,
సమాచార పౌరసంబంధశాఖ, ఆం. ప్ర. ప్రభుత్వం హైదరాబాదు, 24/77-78.

గ్రంథ సమీక్ష

ఆంధ్రగీర్వాణఛందము

[సి. పి. బ్రౌన్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రచురణ. ముఖ్య సంపాదకుడు–బంగోరె. పేజీలు151. వెల: రూ 20 లు. ప్రతులకు యూని వర్సిటీ రిజిస్ట్రారు తిరుపతి.]

హైదరాబాదు స్టేట్ ఆర్కివ్స్‌వారి సహకారంతో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వారు ఈ పుస్తకాన్ని 1977 మార్చిలో పునర్ముద్రించారు. మొదట ఇది 1827 లో మద్రాసులో ప్రచురించబడింది. ఇది ఇంగ్లీషువాళ్ళకోసం ఇంగ్లీషులో వివరించబడ్డ "తెలుగు ఛందస్సు" శాస్త్ర గ్రంథం. (The prosody of the Telugu and Sanscrit languages explained by C. P. Brown.)

ఇందులో శ్రీ ఎన్. రెడ్డిగారి మున్నుడి, బంగోరెగారి చారిత్రక ప్రవేశిక, పుట్ నోట్సు (ఇంగ్లీషులోనే) ఉన్నాయి. బ్రౌన్ దొరగారి పీఠిక తర్వాత 'ఛందస్సు'ను గూర్చి పుస్తకం మొదలవుతుంది.

గణాలు, గురులఘువులు, గణాలు గుర్తుపెట్టుకొనే సూత్రం ఇంతవరకు మొదటి పరిచ్ఛేదం. ఉత్పలమాల, చంపకమాల, శార్దూల, మత్తేభాది 24సమవృత్తాలు వీటినిగూర్చిన వివరణగలది రెండో పరిచ్ఛేదం. ఉపజాతివృత్తాలు: ఇంద్ర సూర్య గణాల వివరణ, తేటగీతి, ఆటవెలది, సీసము, ద్విపద, తరువోజ, ఉత్సాహము, ఐదు అక్కరలు(అక్కరవృత్తాలు), మధురగతి ద్విరదగతి రగడలు, దండకము–వీటినిగూర్చిన వివరణగలది మూడో పరిచ్ఛేదం. కందపద్యంగూర్చి ప్రత్యేక వివరణగలది నాల్గో పరిచ్ఛేదం. అనుష్టుప్ శ్లోకం, శార్దూలం, స్రగ్ధర వగైరా సంస్కృతపద్యాలనుగూర్చిన వివరణగలది ఐదో పరిచ్ఛేదం. యతిప్రాసలు, వళిమైత్రిగూర్చిన వివరణ గలది ఆరో పరిచ్ఛేదం. ఇంతవరకిది 60 పేజీల గ్రంథం. ఇదికాక నాలుగు అనుబంధాలు, ఒక 15 గురు ఆంగ్లేయు గూర్చి వివరాలు, ఇంగ్లీషులో పదపట్టిక, తెలుగులో పదపట్టిక ఉన్నాయి. ఇదీ పుస్తక స్థూలస్వరూప వర్ణన. పి. సి. నరసింహారెడ్డిగారి కవర్ డిజైనుతో ముచ్చటైన ముద్రణతో పుస్తకం చక్కగా వుంది.

"ఆంధ్ర–గీర్వాణ–ఛందము" అని 1827 నాటి ముఖపత్రంలోవుంటే ప్రస్తుత ప్రచురణలో 'ఆంధ్ర గీర్వాణ ఛందము' అని ఉంది. ఛందము అచ్చువెయ్యడం తప్పు. ఈ సవరణ ఎవరు ఎందుకుచేశారో తెలియదు. దీన్నిబట్టి పుస్తకంలో ఇలాంటి మార్పులు ఇంకేమైనా చేశారేమోనన్న అనుమానం పాఠకులకు కలగడం సహజం.

అందరు ఛందఃకారులు చెప్పిన ప్రణాళిక ప్రకారమే యీ పుస్తకమూ కూర్చబడింది. ఐదో పరిచ్ఛేదంలో సంస్కృత పద్యాలగూర్చి చెప్పినదాంట్లో తెలుగుపద్యాలకు బదులు సంస్కృత శ్లోకాలు చూపడం విశేషం.

గురులఘు వివరణలో తగినంత స్పష్టత లేదు. ద్విత్వాక్షరానికి పూర్వాక్షరం తప్పక గురువవుతుంది. ఏకపదంలో సంయుక్తం పూర్వాక్షరాన్ని ప్రాయికంగా గురువును చేస్తుంది. ప్రాయికంగా అనటం వల్ల అక్రమం, విక్రమం వంటి వాటిల్లో అ-వి-లు గురువులు కావడం వైకల్పికం. పదాది సంయుక్తాలు పూర్వపదాంత్య లఘువును గురువుగా ఊపడం ఐహిక ప్రవృత్తి. ఇలాంటి అంశాలను స్పష్టం చెయ్యడం అవసరం. వత్తువ సుడికి పూర్వాక్షరం గురువు కానక్కర, సంయుక్తాక్షరం కల్గించే బక్కు దిప్పం కూడా పూర్వాక్షరాన్ని గురువు చెయ్యటం లేదు. ఈ వివరాలు అప్పకవి (IV-50, 51) సుస్పష్టంగా చెప్పాడు; బ్రౌనుదొర ఒక అంశం స్వీకరించి ఇలాంటిదే మరొకటి వదిలేశాడు. గణాలు గుర్తుపెట్టుకోడానికి ఒక సూత్రం బ్రౌను తన పండితులచేత తయారు చేయించి యిందు కూర్చాడు. అదొకసారి

బండి నాగరాజు

రాగున్న ది: "మంత్రాణాం–యతిస్త్రీ–రక్షయా–నరపాం–తం పశ్య–జటావ–భక్తప–ననహి–హార – వసి." మొదటి అక్షరం గణంపేరు కాగా, మూడేసి అక్షరాలు ఆ గణ లక్షణం మవుతుంది. (చివరి రెండు, రెండక్షరాల గణాలు.) ఇంతకంటే "యమాతా రాజభానస లగం" మరింత తేలికైన సూత్రం.

మన గణాలకుతోడు గ్రీకుగణాల పేర్లు గుర్తులు ఇవ్వడం బాగానే వుంది. అట్లనే తక్కిన పరిభాషకూడా యిచ్చి వుండవచ్చు. ద్విపదను Couplet అన్నట్టే, త్రిపదను Triplet అనీ, చతుష్పదను లేక నాల్గుపాదాల పద్యాన్ని Quatrain అనీ చెప్పవచ్చు. సీసాన్ని Sonnet తో పోల్చి చెప్పివుండవచ్చు. ఇట్లా మొత్తం వీటినంతవరకు చెప్పివుంటే మరింత బాగుండేది.

పద్యాలు వృత్తాలని, జాతులని, ఉపజాతులని ప్రధానంగా మూడు రకాలు. చంపకోత్పలాదులు (సమ) వృత్తాలు; కందం, ద్విపద, త్రిపద, చతుష్పద, షట్పద, తరువోజ, ఉత్సాహ, అక్కరలు, రగడలు–ఇవి జాతిపద్యాలు; వీటిని జాతి వృత్తాలు అని వృత్త శబ్ద వాడ్యం చెయ్యకూడదు. తేటగీతి, ఆటవెలది, సీసం, మంజరి మొ. నవి ఉపజాతులు. సమ వృత్తాలు లేక జాతి వృత్తాలు అన్నిచెప్పటం సరైన పరిభాషకాదు. ఉపజాతి వృత్తాలు, గీతి వృత్తములు, అక్కర వృత్తాలు అని అనడం పొరపాటు. కారణం వీటికి వున్న సహజ భేదాలు గుర్తించకపోవడమే. అక్షర (నిసర్గ) గణాలు వృత్తాలకు, సూర్యేంద్ర చంద్రగణాలు జాతులకు, ప్రాసకు బదులు ప్రాసయతి ఉండటం ఉపజాతులకు ప్రధాన లక్షణం. బ్రౌను వీటిని గమనించలేదు.

సమవృత్తాలలో వాడేగణాలు మూడేసి అక్షరాలుగల నిసర్గగణాలు. చివర ఒకటి రెండు అక్షరాలు మిగలవచ్చు. కాని బ్రౌనుదొర పద్యగణాలను రకరకాలుగా విభజించి శాస్త్రరంగం కల్గించడమేకాక అవ్యవస్థను ఏర్పరచాడు. చంపకమాల, మత్తేభమువంటి పద్యాల గణాలను మార్చి చెప్పాడు. చపకమాలకు నలరన భభరవ అన్నాడు. ఇందువల్ల నాల్గవ గణారంభంలో యతి అని చెప్పడం సులభమనుకున్నాడు. నజభజజజర, 11 వ అక్షరం యతి అని చెప్పినా ఒకటేకదా?

–తరువ 11 వ పేజీలో

ఏమితినాలి? ఎట్లా బ్రతకాలి?

సామాన్యునికి ఎదురవుతున్న ప్రశ్నలు

వంకాయలు
కిలో రు. 3-00
కందిపప్పు
కిలో రు. 6-00
శనగనూనె
కిలో రు. 9-00
మాంసం
కిలో రు. 12-00
అన్నీ ఆకాశమార్గమే!

సామాన్యుడికి మళ్లీ అతిపాతభయంకర సమస్యే ఎదురవుతున్నది. నిత్యజీవితావసర వస్తువుల ధరలన్నీ రాకెట్ వేగంలో ఆకాశంవైపు పయనిస్తున్నాయి. ఈధరల్లో ఏమితినాలి? ఎట్లా బ్రతకాలి? అని ప్రజలు నిర్వేదం చెందుతున్నారు.

నిత్యజీవితావసర వస్తువు లన్నిటిలోకి గంతువేసి ఎగరనిది బహుశా బియ్యంధరే నేమోననిపిస్తున్నది. అది తక్కువని చెప్ప లేము. మొలగొలకు బియ్యం కిలో రూ 2-30 మొదలు రూ 2-60 వరకు చిల్లరగా అమ్మబడుతున్నది. మిల్లులో కట్టిగా తీసుకుంటే 70 కిలోలు రు 160లు మొలగొలకు బియ్యమనిపేరేగాని, నగానికి పైగా తగ్గురకం బియ్యం కల్తీ! మనుషులు ఎక్కువున్న కుటుంబానికి ఈ ధరకూడా భారమే. కాని ఎందువల్లనో బియ్యాన్ని గూర్చి అంత ఆందోళన లేదు.

తక్కినవస్తువుల ధరలే నిత్యం పెరుగుతూ అందుబాటు కాకుండా పోతున్నాయి. మొదట కూరగాయలధరల విషయం చూద్దాం. విపరీతంగా, ఎన్నడూ లేనంతగా పెరిగిపోయివున్నాయి. ముదనష్టపు వంకాయలు కిలో మూడు రూపాయలంటే పేదవాడేగాదు, పెద్దజీతగాడు మాత్రం ఎట్లా కొనగలుగుతాడు? దోసకాయలు కిలో పావలా వుండేది;

మావిలేఖరి

అటువంటిది ఈనాడు రూ 1-25 లు! వత్తెల్లో చెట్లపాదులు కాపుకొచ్చిన ఆదను ఇది. అటువంటి సమయంలో కూడా నెల్లూరులో బీరకాయలు కిలో రెండురూపాయలు! వెధవ బెండకాయలు రెండున్నర! ఈ విధంగా కాయగూరలధరలు మండిపోతున్నాయి. కిలో రెండురూపాయలకు తక్కువ ధరవున్న కూరే లేదు!

మాంసాహారుల పరిస్థితికూడా దుర్భరంగానేవుంది. కిలో మాంసం పన్నెండు రూపాయలట. ఇటీవల పద్నాలుగు వరకు పెరిగిందనికూడా అన్నారు. రొయ్యలు సరే పమ్తూ అపురూపమైంది, ధరా ఊహించడానికి వీలులేనంతగా పెరిగిపోయింది; చేపలుకూడా మితిమీరిన ధర! నెల్లూరు టవును, పరిసరాల్లో పందలాది కోళ్ళ పెంపక కేంద్రాలున్నాయి, ఆకులాది గుడ్ల వుత్పత్తివుంది. కాని కోడిగుడ్డు ధర నలభై పైసలు!

ఇక చిల్లరసామాను ధరలు అంతకంతకు పెరుగుతూ పోవడమేకాని, తగ్గుముఖం పట్టడమనేది లేదు. బియ్యంతర్వాత ఉప్పు మిరపకాయ చింతపండు ముఖ్యం. ఉన్న అన్నిజీవితావసర వస్తువుల్లో ఉప్పు నలీసు! అటువంటి ఉప్పుకుకూడా గిరాకి ఏర్పడింది. మొన్నటివరకు 70 కిలోల ఉప్పుబస్తా ఐదురూపాయలుండేది; అటువంటిది ఈనాడు పన్నెండురూపాయలంటున్నారు! చింతపండు, మిరపకాయలు 'అబ్బ' అని నిట్టూర్చేంతగా పెరగలేదు కాని, తక్కువధరమాత్రం కాదు. మంచి చింతపండు కిలో దాదాపు ఐదురూపాయలంటే తక్కువా? పప్పులధరలే అదుపు అజ్ఞ లేకుండా పోతున్నాయి. శాకాహారులకు కందిపప్పు ప్రధానం. అది కిలో ఆరు రూపాయలు! మినపప్పు రు 4-50, పెసరపప్పు రూ 4-00. అన్నిపప్పులూ ఇంతే. పప్పులేకాదు, శనగనూనె ధర గతవారంలో కిలో 9 రూపాయల వరకు ఎగసింది. తలకు రాసుకోడానికి ప్రతి ఒక్కరికి కొబ్బరిచమురు కావాలి. కల్తీలేని కొబ్బరి చమురు కిలో ఇరవైరూపాయలు! ఇవేకాదు, అన్ని వస్తువుల ధరలూ ఆకాశాన్నే వున్నాయి.

టవునులో వంటచెరకుది పెద్దసమస్య. గుండుకట్టె రూ 6-50 లు. బొగ్గులబస్తా (50 కిలోలుకూడా వుండవు) రూ 25 లు! కాల్‌గ్యాస్ కరవేకాదు, ధర సిలండర్ రూ 32 లు!

ఈ విధంగా సాధారణ బ్రతుకులకే అందుబాటుకాకుండా వున్నాయిధరలు- నెలజీతగాడికి, ఎంతజీతమొచ్చినా వదిరోజులకు చాలడంలేదు. ఈ ధరల్లో పేదసాదఏమి చేయాలి? ఏమితినాలి? ఎట్లాబ్రతకాలి? ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించామంటే పొట్టనిండదు. నిత్యావసరవస్తువుల ధరలు అందరికీ అందుబాటు కావాలి. ప్రజల తక్షణావసరం అదే!

★

జిల్లావార్తలు

ఆత్మకూరు క్లస్టర్ స్కీము

ఆత్మకూరు తాలూకా విద్యుచ్ఛక్తి క్లస్టర్‌స్కీమునుగూర్చి పార్లమెంటుసభ్యుడు శ్రీ డి. కామాక్షయ్య కేంద్ర విద్యుచ్ఛాఖా మాత్యులు శ్రీ పి. రామచంద్రన్‌కు ఆగస్టులో ఒక జాబువ్రాశారు. దానికి మంత్రిగారు డిసెంబరులో జవాబువ్రాస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ మంజూరుచేసిన స్కీములనిమిత్తం 1977-78 లో 4 కోట్ల 15 లక్షరూపాయలు ఎలక్ట్రిసిటీబోర్డుకు యిచ్చామని; అసంపూర్ణంగావున్న స్కీములకు, కొత్తవాటికికూడా ఈ మొత్తం వర్తిస్తుందని తెలియజేశారు. నిధులవసతి కల్గినప్పుడు కొత్తస్కీముల విషయం పరిశీలిస్తామని కేంద్రమంత్రి వ్రాశారు.

అంటే కామాక్షయ్యగారి శ్రమేకాని, ఆత్మకూరు స్కీముకు కేంద్రమంత్రి స్పష్టమైన హామీ ఏమీ లభించలేదన్నమాట నెల్లూరులో విద్యుచ్ఛాఖవారిని విచారిస్తే, ఆత్మకూరు క్లస్టర్‌స్కీముకు ఇంకా రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆమోదమే రాలేదన్నారు. ఆ ఆమోదానికి కృషిచేసి, తర్వాత నిధులవిషయం ప్రయత్నిస్తే ఫలితం వుంటుంది.

బుచ్చి దూడల ప్రదర్శనం

బుచ్చి, రేబాల పశువుల డాక్టర్లు సి. సుబ్రహ్మణ్యం, పి. రాధాకృష్ణయ్యగారలు ఇటీవల బుచ్చి పశువుల ఆస్పత్రిలో లేగదూడల ప్రదర్శనాన్ని ఏర్పాటుచేశారు. బుచ్చి, రేబాల, పల్లాపల్లి, కట్టుబడిపాళెం గ్రామాలకు చెందిన 80 ముర్రా, నాటు బర్రెదూడలు; జెర్సి, ఒంగోలు జాతి ఆవుదూడలు ప్రదర్శనంలో పాల్గొన్నాయి. ఇందులో ఎవరిదూడలు బహుమతి పొందాయో, వాటి ప్రత్యేకత ఏమిటో తెలియదు.

ఈ సందర్భంలో శ్రీ మేనబాలు బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. ప్రదర్శనంలోని దూడలసంఖ్యకంటే, సదస్యుల సంఖ్యకంటే, వుపన్యాసకులసంఖ్యే ఎక్కువేమోననిపించింది! పశుసంవర్ధక శాఖా జాయింట్‌డైరెక్టరు డాక్టర్ కోటయ్య,

—మిగత 12 వ పేజీలో

ఇల్లు చిమ్మి రోడ్డులో వేయడం పోవాలి- వీధులను పాయిఖానాచేయడం మానాలి!

సింహపురి సమస్యలు

"తప్పు చెయ్యని వారెవరైనావుంటే, విసరండిరాయి" అన్నాడట జీసస్. సింహపురి సమస్యలను చర్చించుకుంటూ, మునిసిపాలిటీ ముండమోసినట్టుంది, ప్రభుత్వం దివాలా తీసినట్టుంది, అధికారుల్లో అలసత్వం పెచ్చుపెరిగిపోయింది- అని విమర్శించేముందు, పౌరులుగా మన బాధ్యతలు ఐదనాయాలు ఎంతదాకా నిర్వర్తిస్తున్నాము, పౌరధర్మాన్ని ఏమాత్రం గుర్తెరిగి ప్రవర్తిస్తున్నాము అన్న ఆత్మపరిశీలన చేసుకోవడం అవసరం -అని రాస్తున్నాడొక పాఠకుడు.

ఆ పాఠకుని ఆరోపణలో నిజంలేకపోలేదు. పౌరహక్కులనుగూర్చి వాదించినంతబలంగా పౌరవిధులనుగూర్చి ఆలోచించం మనం. ప్రభుత్వం 'మాకు ఫలానా చెయ్యలేదనిగానీ ఫలానా విషయంలో విఫలమైందనిగానీ, ఫలానా సౌకర్యం కల్పించలేక పోయిందనిగానీ విమర్శించాల్సిందే. విమర్శ మానవధర్మం. ఐతే అంతకంటే ముఖ్యం ఆత్మవిమర్శ. అది మనలో పొత్తుగా శూన్యమైపోతూందని ఆ 'పాఠకుని' ఆవేదన.

—మిగత 10 వ పేజీలో

నెల్లూరుజిల్లా చెడుగుడు పోటీలు

(ఏ ప్రాంతపువారైనను అనుమతించబడును)

నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా, రేబాలగ్రామములో జనవరి 11, 12, 13 తేదులలో "లీగ్ పద్ధతి" లో చెడుగుడు పోటీలు నిర్వహించబడును. అందు పాల్గొన్న ప్లేయర్లకు ఉచిత భోజన, విశ్రాంతి వసతులుకలవు. కావున పై పోటీలలో పాల్గొనదలచినవారు జనవరి 1 తేది లోపల టీముల పేర్లు ఈ క్రింది అడ్రసుకు పంపవలెను.

ఆ॥ తేది 2.1.78 టీము రుసుము రూ 6 లు

—ప్రైజుల వివరములు—

బెస్ట్ ఆఫెన్స్- రెండు ప్రత్యేక బహుమతులు.

మొదటి బహుమతి : రు 300-00 రెండవ బహుమతి : రు 200-00

మూడవ బహుమతి: రు 100-00 నాలుగవ బహుమతి : రు 50-00

ఆర్గనైజేషన్ : రేబాల యువకబృందం

—అడ్రసు—

పోశింరెడ్డి రమణారెడ్డి

రేబాల - కోవూరు తాలూకా - నెల్లూరుజిల్లా-524305.



ఆత్మకూరులో

'జమీన్ రైతు' పేపర్లు అమ్ముటకు, డిపాజిట్టు కట్టగలిగిన నమ్మకమైన ఏజంటు కావలెను.

వెంటనే సంప్రదించండి.

సర్క్యులేషన్ మేనేజర్

జమీన్ రైతు

WANTED

"Wanted a Plot on Lease/ Outright Admeasuring about 50 Ankanams on Main Road. Please write details and Terms to-

BOX No. 243 Zamin Ryot

కోళ్లఫారం అమ్మబడును

నెల్లూరు నవాబ్‌పేటలో 1½ ఎకరాల విస్తీర్ణంలో వున్న కోళ్ళ ఫారం అమ్మబడును. కేజ్ సిస్టంలో 2500; 9 వక్కా షెడ్లలో 7000- మొత్తం 9500 కోళ్ళు కలవు. కావలసినవారు ఈ క్రింది వారితో సంప్రదించవచ్చును.

బి. కొండారెడ్డి

నిర్మల పక్కపాడి

లక్ష్మీపురం – నెల్లూరు.

ఫోన్ : 795, 796

కోవూరు డి. ము. కోర్టులో

E. P. No. 63/73

సర్‌చార్జి : రిఫికేటు

R. O. C. 22988 A/61

మదనపల్లి మునిసిపాలిటీ రెవెన్యూ హెడ్ రై కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు

– డిక్రీహోల్డరు.

నంగట్ల వెంకటసుబ్బారెడ్డి – జె. డి.

—యాలం ప్రకటన—

పై నె ఐపన దావా బాకీగాను యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట తే 28-12-1977 దిన ఉదయం 11 గం. లకు పైన వేలం వేసెదరు. పాటదార్లు పాటలు పెట్టుకొనేది.

—షెడ్యూలు—

నెల్లూరు రి. డి. యిలాకా, అల్లూరు సబ్‌డివిజనులో చేరిన అల్లూరు గ్రామ పంచాయితీ ఏరియాలోని నంగట్ల వెంకట సుబ్బారెడ్డి (జె. డి.) కు హక్కు అనుభవము గల 1వ వార్డులో అసెస్మెంటు నెం 828 గల పెంకుటిల్లు 251 చదరపు అడుగులు 8 అంకణముల కాళీస్థలముకు హద్దులు- (తూ) యస్. బి. యస్. రెడ్డి యస్. బి. రెడ్డిగార్ల స్థలం, (ద) యస్. వెంకటరెడ్డి ...లు (ప) రోడ్డు (ఉ) యస్. బి. యస్. రెడ్డి కాళీస్థలం. యీ హద్దుల లోని 8 అంకణముల కాళీస్థలం షుమారు 250 చ. అడుగుల పెంకుటిల్లు.

డి. హో. క్రయం : రు 1000-00

అమీనా క్రయం : రు 3000-00

— ఉదాలి సుబ్రహ్మణ్యం, డి.హో. వకీలు

కొమరికలో

లక్ష పూజ

కొమరిక గ్రామంలో వేంచేసియుండు శ్రీ మంగళాంబాసమేత శ్రీ కుభేశ్వర స్వామివారి దేవస్థానములో శ్రీ స్వామివారికి, దేవివారికి తే 21-12-1977 ది వైకుంఠఏకాదశి పుణ్యదినమున యిటీవల సంభవించిన ఘోరతుఫానాది ఆపదల నివారణార్థమున్నూ, లోక కళ్యాణార్థమున్నూ లక్షపూజలు జరుపబడును. భక్తులెల్లరు పాల్గొన ప్రార్థన.

ఇట్లు,

భక్తబృందము.

కొమరిక

నెల్లూరు చుట్టుపట్ల

విమర్శకుడు

జనతా ప్రవేశం ఖాయమైందట!

ఆనం వెంకటరెడ్డిగారు జనతాపార్టీలో చేరడం ఖాయమైనట్లు, ప్రకటనే తరువాయి అయినట్లు వార్త. దీనికి ఆనం సంజీవరెడ్డినుండికూడా ధృవీకరణ లభిస్తున్నది. వెంకటరెడ్డిగారితోటి భక్తవత్సలు రెడ్డికూడా జనతాలో చేరుతాడు. ఆయన అభిమానుల వాంఛితం నెరవేరుతున్నది!

వెంకటరెడ్డి, భక్తవత్సలురెడ్డి ప్రస్తుతం ఢిల్లీలో వున్నారు. పిడతల రంగారెడ్డి, బొమ్మారావు, వెంకటరెడ్డిగారలు జనతా అధ్యక్షుడు చంద్రశేఖర్‌ను వెంటపెట్టుకొని ప్రధాని మొరార్జీదేశాయ్‌ను కలసుకున్నారు. అంటే, హామీలు పొంది, అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకొని జనతాప్రవేశాన్ని ప్రకటిస్తారన్నమాట!

ఆనం సంజీవరెడ్డి కాంగ్రెస్‌లోనే వుంటారు. అంటే ఆనం కుటుంబం రాజకీయంగా రెండుగా చీలిపోతున్నదన్నమాట!

జిల్లా రాజకీయాలమీద వెంకటరెడ్డిగారి జనతా ప్రవేశపు ప్రభావం సవిస్తరంగా మరువారం చర్చించుకుందాం!

కలెక్టరు

కలెక్టరు అర్జునరావు బదిలీవార్త నిరాధారమైందిగా కనపడుతుంది. ఇదివరకొకసారికూడా ఇటువంటి వదంతులే వ్యాపించాయి; అవి ఆధారంలేని వదంతులే అయ్యాయి.

వీటిని బట్టిచూస్తే, అర్జునరావును బదిలీ చేయించాలనే ప్రయత్నం చాలకాలంనుంచి వుందనుకోవలసివస్తున్నది. జిల్లాలో కొత్తగా వచ్చిన రాజకీయపరిణామాల దృష్ట్యా, ముఖ్యమంత్రిదేశ తమకు కావలసిన పనులు చేయించుకోడానికి ఇదే అదను అని ఒకవర్గం భావించిందా అనిపిస్తున్నది. ఏమైనా వారికోర్కె నెరవేరినట్లులేదు.

అర్జునరావుగారి సేవలు ఇంకోచోట అవసరమై, మామూలుమార్గంలో బదిలీ జరిగితే ఆక్షేపణలేదు. కాని ఇతరకారణాలతో వ్యక్తుల ఒత్తిడితో ఇటువంటి పనులు జరగకూడదని, అధికారాంతపు దశలో వున్న ముఖ్యమంత్రి వాటికి అవకాశమివ్వకూడదని కోరుకుంటాము.

అర్జునరావుగారు కృష్ణాజిల్లానుండి 16 తేది వచ్చి చార్జి తీసుకోవలసి వుంది. కాని అక్కడ 21 తేది కో-ఆర్డినేషన్ మీటింగు వున్నదట. 18 తేది వస్తాడో, ఆ మీటింగు అయిన తర్వాత వస్తాడో తెలియదు.

ఇంజనీరు బదలీ

ఇంజనీర్ల బదలీలు జరుగుతుంటాయి, రద్దవుతుంటాయి- అది మామూలై పోయింది. మనరాజకీయనాయకుల ఇష్టాలమీద, దయదాక్షిణ్యాలమీద వీరిబతుకు ఆధారపడివుంటున్నాయి అందువల్ల వారి వుద్యోగాలకు ప్రతిష్ఠ, భద్రతాకూడా లేకుండాపోయాయి.

నెల్లూరు సౌత్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ బి. శ్రీరాములుశెట్టి బదలీచేయబడ్డాడు. ఆయనవచ్చి పదిహేను మాసాలుమాత్రమే అయింది. ఇంతలోనే మార్పేమిటి? అంత అకస్మాత్తుగా బదలీఏమిటి?

బదలీకోరేవాళ్ళు కారణాలు చూపరు, బలమైనకారణాలే చూపుతారు, అవినీతి పరులంటారు, అవిధేయుడంటారు, అసమర్థుడంటారు... ఇంకా ఏమేమో, ఎన్నెన్నో పేర్లుపెడతారు. ఆ పేరుపెట్టి బదలీలు, దర్యాలు కోరడంలో ఆ వ్యక్తుల స్వార్థమేమిటోమాత్రం చేసేవారు గమనించరు!

శ్రీరాములుశెట్టి మంచిచెడ్డలను గూర్చి దర్యించడం మా వుద్దేశ్యం కాదు కాని అతనిబదలీ జరిగిన పరిస్థితి, పద్ధతిచూస్తే మాత్రం నీచము, హేయము అనిపిస్తుంది; జుగుప్స కలుగుతుంది. ముఖ్యమంత్రి మాత్రం ఇంతగుడ్డిగా అధికారం ఎట్లాదుర్వినియోగం చేస్తాడు? ఇట్లాఅయితే ఏ అధికారిమాత్రం ఆత్మవిశ్వాసంతో, ఆత్మాభిమానంతో ఎట్లా పనిచేస్తాడు?

శ్రీరాములు శెట్టిగారి స్థానంలో, సూపరింటెండింగు ఇంజనీరు పి. ఎ. గా వుంటున్న శ్రీ ఎజ్. జాకబ్ నియమింపబడ్డారు. కాని తీరా చార్జి తీసుకుంటున్న క్షణంలో అడిషనల్ చార్జి అని తెలిగ్రాం వుత్తరువులు వచ్చాయట. అంటే ఆ స్థానానికి ఇంకొకరు ప్రయత్నం చేసుకుంటూ, ఈ బ్రేక్ వేశారన్నమాట.

అయినా పరిపాలన ఎంత దిగజారిపోయిందండీ!

జి. కాం. అధ్యక్షుడు

శ్రీ ఆనం వెంకటరెడ్డి మంత్రిత్వానికి రాజీనామా యిచ్చినవెంటనే, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షునిమార్పు ప్రస్తావన వచ్చినట్లుంది. భక్తవత్సలరెడ్డి బదులు మరొకరిని నియమించ దలచినట్లుంది.

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిని ఆ పదవి స్వీకరించమన్నారట. ముఖ్యమంత్రి కూడా ఆ పేరే చెప్పినట్లుంది. కాని గునుపాటి వగైరాలు మేగోట పేరు సూచించారట. ఆనం సంజీవరెడ్డి, వేమారెడ్డి రామచంద్రారెడ్డిగార్ల పేర్లుగూడా వినబడ్డాయి. అతికుకు ఎవరు కావొతారో తెలియదు. ఎవరి నియామకం జరిగినా, సమైక్యత–చీలిక సమస్య తేలిన తర్వాతనే వుండబోతుంది. చీలిక రావడమంటూ జరిగితే, ఇద్దరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అవతరించాలిగదా!

అయినా అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుణ్ణి నియమించే ప్రజాస్వామ్యం ఏమిటో, ఎక్కడిదో మరి!

2 లక్షలకు చేరింది!

16 తేది మధ్యాహ్నం 2 గంటలవరకు కలెక్టరుకుచేరిన తుపాను బాధితుల సహాయనిధి మొత్తం రూ 2,000,04-18 లు. ఇందులో 'షార్' ప్రాజెక్టు ఉద్యోగబృందం యిచ్చిన రూ 18,500 లు చేరివుంది.

16 తేది వరకు కలెక్టరు తుపానునిధికి రూ 1,71,073-18 లు అందితే; అందులో వ్యాపారస్తులు ఉద్యోగులు యిచ్చిందే రూ 1,44,668-29లు. అవధిగార్లవంపింది 27 వేల రూపాయలు మాత్రమే దీనిబట్టే నెల్లూరుజిల్లా ప్రజలు బాధలలోవున్న సోదరుల పట్ల ఎంత నిర్దయను ప్రదర్శిస్తున్నారో విదితమవుతుంది.

షార్ గొడవ

శ్రీహరికోట షార్ రాకెట్ కేంద్రం ఉద్యోగులు 10 తేది నుండి రిలేనిరాహార దీక్షలు ప్రారంభించారు. పోయిన అక్టోబరులో ఈ ఉద్యోగులు, బస్సుచార్జీలు, క్యాంటీన్‌రేట్లు తగ్గించాలంటూ 10 రోజులు సమ్మె చెయ్యడం, కలెక్టరు జోక్యంతో ఒక ఒప్పందానికి రావడం జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం సమ్మెచేసిన కాలానికి ఎటువంటిచర్య తీసుకోకూడదు.

కాని అధికారులు ఆ ఒప్పందాన్ని భంగపరచి, 12 మంది ఉద్యోగులకు నోటీసులిచ్చారట. వారిమీద ఏ చర్యా తీసుకున్నట్లులేదుగాని, నోటీసుల్లోమాత్రం వారి మీద రిమార్కులున్నాయట. వాటిని ఉపసంహరించి, ఆ ఒప్పందాన్ని పాటించమంటూ షార్ ఉద్యోగులసంఘం అడిగింది. అందుకు అధికారులు అంగీకరించక పోవడంతో ఉద్యోగులు నిరాహారదీక్షలకు పూనుకొన్నారు.

ముఖ్యంగా ప్రాజెక్టు డైరెక్టరు, కంట్రోలర్ల వైఖరివల్లనే ఈ గొడవ లేచినట్లుంది. రాకెట్ కేంద్రం దివాలాలకు, సమ్మెలకు అతీతంగా ఉండాలి. ఇటువంటి చిన్నచిన్న గొడవలను లౌక్యంతో సామరస్యంగా పరిష్కరించుకోకపోతే, అవే చిలికి చిలికి గాలివానలైతాయి; ప్రాజెక్టుకే చెడ్డపేరు తెస్తాయి. ఈ వాస్తవాన్ని అధికారులెంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది.

పెద్ద దొంగతనం!

టౌన్లో దొంగతనాలు ఎక్కువైపోతున్నాయి. 9 తేది రాత్రి దర్గామిట్టలోని మిలిటరీ కాలనీలో కాపురముంటున్న కోవూరు రోడ్డు భవనాలశాఖ జూనియరింజనీరు శ్రీ పి.వి. సుబ్బయ్యనాయుడు ఇంట్లో పెద్ద దొంగతనం జరిగింది. మిద్దె గదికిటికీ కమ్ములను అతిజాగ్రత్తగా, ఏమాత్రం చప్పుడు లేకుండా వంచేసి, లోపలదూరి, గాడ్రేజ్ బీరువా తలుపులు తెరిచి, రు 3500 లు డబ్బు, 99 సవర్ల బంగారు నగలు దోచుకొనిపోయారు. మొత్తం 58 వేల రూపాయల ఖరీదుచేసే దొంగతనం ఇది!

ఇందులో విశేషమేమిటంటే - ఆ బీరువాకు తాళం వెయ్యకుండా, లోపలి లాకరుకుమాత్రం తాళంవేసి, ఆ తాళాన్ని అక్కే ఆ లాకరుకే వదిలేశారట. ఇంత అజాగ్రత్తగా ఉండడంవల్ల దొంగతనం నల్లేరుమీద బండిలాగ సాగిపోయింది.

11 తేది పోలీసు కుక్కలు తెప్పించారు. అవి నేరస్థలంనుంచి నేరుగా రైల్వేస్టేషను దాకావెళ్ళి, ఆగిపోయాయి. మన పోలీసు దర్యాప్తుకూడా అక్కడితో ఆగిపోయినట్టుంది!

పొగతోటలో అడిటర్ శ్రీ వెంకటసుబ్బయ్య ఆఫీసులో 10 తేది దొంగలుపడి టైపురైటరు ఎత్తుకొనిపోయారు. అది ఆడిటరాఫీసని, అందులో ఇనప్పెట్టెల్లో పుస్తకాలుతప్ప మరేమీ వుండవని తెలిసుంటే, దొంగలు ఆ బాధ్యతే వచ్చి వుండరు!

ఇటీవల ఎస్. పి. శ్రీ ఐస్పాల్‌సింగు పత్రికలవాళ్లనుపిల్చి, తనకాలం సాధించిన ఘనవిజయాలను వర్ణించారట. నాయుడుపేట, కొత్తూరుజిల్లా పాకాల, తమిళనాడులో కాంచీపురం వగైరా చోట్ల దొంగతనాలుచేసి జగజ్జెటీలుగా పేరుబడ్డ నల్గురు అంతర్రాష్ట్ర దొంగలముఠాను 6 తేది పట్టుకొన్నామని, వాళ్ళవద్ద రు 2200, 10 వేలు ఖరీదుచేసే నగలు, ఇంకా పెండిసామాన్లు వగైరా పట్టుబడ్డాయని; అనంతపురంజిల్లాకు చెందిన మరొక దోరాగ్రేసరుడు 10 వేలు విలువచేసే రోల్డుగోల్డు నగలతో చిక్కాడని ఆయన చెప్పారు. తర్వాత వారానికే జూనియరింజనీరుగారింట్లో ఈ దొంగతనం! ఏమి చెప్పను గురునాథా!

రామరెడ్డి వర్ధంతి

స్వర్గీయ తిక్కవరపు రామరెడ్డిగారి చతుర్దవర్ధంతి తిక్కన సాహిత్యసదస్సు ఆధ్వర్యాన 9 తేది పురమందిర వఠనాలయంలో శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు కృష్ణుడు, శకుంతల లను గూర్చి సాన్నెటంలో వ్రాసిన తన స్వీయ కవితలు చదివివినిపించారు. శ్రీ పిదపాటి విశ్వేశ్వరశాస్త్రి కాళిదాసు కవితావైభవం గూర్చి, శ్రీ పాదశేషు సీతారామాంజనేయ భాగవతార్ హరికథా వైశిష్ట్యాన్నిగూర్చి ప్రసంగించి, చెరి రు116ల సన్మానాలు స్వీకరించారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	(పుట్టి)	1200-00
2508		1130-00
దొంగమంబర్లు		1050-00
మషూరి		925-00
సద్దలు		1850-00
జొన్నలు		1300-00
రాగులు		1050-00

★



కలియుగ ప్రత్యక్ష దైవము అగు శ్రీ ముద్దిగివరం భగవాన్ శ్రీ కాలయోగీశ్వరులవారి స్పెషల్ దర్శనము నిమిత్తము తే 10-1-78న మా నిలయమునుండి బస్సు బయలుదేరును. ఆసక్తిగల మహాశయులు ఈ అవకాశము దివ్యమహాభోధనాని దర్శించి ధన్యులుకండి.

వివరములకు

స్వామి వేంకటరమణాజీ

భగవాన్ శ్రీ కాలయోగీశ్వరాశ్రమం,

16/456 శ్రీ కె. వి. ఆర్. బిల్డింగ్స్

పొగతోట – నెల్లూరు-1.

PHONE: 55

DON'T USE YOUR BRIANS

USE OURS

Just for Rs. 199

(Duties & Taxes Extra)

OMRON

Low cost High Efficiency,

Show any repair

Have brand New

(for one year only)

A. B. TELEVISION,

A-9, Aurobindonagar,

Opp. Dist. Court - NELLORE-524003.

దివిసీమలో నెల్లూరు విద్యార్థులు నిర్విరామంగా పనిచేస్తున్నారు

దివిసీమలోని సరతదృశ్యాలను చూసి రావడానికి కుతూహలంగా మన జిల్లానుంచి వెళ్ళి వస్తున్నవారుగాక, సహాయక కార్యక్రమ నిర్వహణార్థం వెళ్ళిన ఉద్యోగబృందమూ గాక, శ్రమదానంచేసి తుఫానుబాధితుల నాదుకోడానికి తమంత శ్రాముగా వెళ్ళిన మన జిల్లా విద్యార్థులను అభినందించక్కువగా ఏమిచేయ. గూడూరు కాలేజి ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు దాలారోజా క్రితమే దివి కాలా కాకు వెళ్ళి తమ కు చేతనైన సాయంచేసి వచ్చారు. వి. ఆర్. కాలేజి జాతీయసేవా పథకానికిచెందిన విద్యార్థులు, ఇతర విద్యార్థులు—మొత్తం 67 మంది 5 తేది అవని గడ్డకు 10 మైళ్ళలోని వల్లపల్లికి వెళ్ళి తుఫానుబాధితులకు చేదోడుగా వుండి వచ్చారు. వారు ఆం. ప్ర. ఆటవీశాఖ సరఫరాచేసిన వెదుళ్ళు, తాటాకు, కొయ్యలు, తడికలు వగైరాలను లారీలకు ఎక్కించి, ఆయా గ్రామాలకు చేర్చేపని చేపట్టారు. వారందరూ అప్రాంతాల్లో నిర్విరామంగా పనిచేసి 12 తేది రాత్రి తిరిగివచ్చారు.

గూడూరు పాలిటెక్నిక్‌కుచెందిన ఎన్. సి. సి. విద్యార్థులు దివి తాలూకాకు వెళ్ళి 10రోజాలవుండి మొన్ననే వచ్చారు. వారు హంసలదీవి, పాలకాయతిప్ప, మండపాకల, భావదేవరపల్లె, ఉల్లిపాలెం వగైరా గ్రామాల్లో శవాలకు దహనసంస్కారాలు చేశారు; జంతుకళేబరాలను ఖననంచేశారు. కోడూరు, నాగాయలంక గ్రామాల్లో తుఫాను బాధితులకు బియ్యం, గుడ్డలు పంచిపెట్టడంలో సహాయపడ్డారు.

రాజబహదూర్ భారతినుంచి 41 మంది, పి టి సెంటర్‌నుంచి 9 మంది ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, వి. ఆర్. కాలేజి విద్యార్థులు ఇద్దరు, కావలి సాంఘిక సంక్షేమశాఖ హాస్టలుకు చెందిన స్కౌట్సు 8 మంది, వార్డను, ఎ. బి ఎం. జూనియరు కాలేజి లెక్చరరు ఒకరు, ఒక గట్టుపల్లి యువకుడు—మొత్తం దాదాపు 70 మంది 11 తేది దివితాలూకా సంగమేశ్వరం చేరారు—ఎమ్మెల్సీ శ్రీ ఎం. మాధవరావు నాయకత్వాన.

సంగమేశ్వరం సముద్రతీరానికి 2 మైళ్ళలో వుంది. 200 కాపురాలున్నాయి. దాదాపు 70 మంది ఉప్పెనకు బలిఅయ్యారట. బ్రతికినవారు ఇళ్ళకప్పులమీద, రామాలయంలో తలదాచుకొని, ప్రాణాలు నిలపుకొన్నారట. ఒక్క గుడిసైనా మిగలకుండా పోయిందట. వాళ్ళంతా కొన్నిరోజులు నాగాయలంకలోని శిబిరంలో గడిపి, ఇప్పుడిప్పుడే తమ గ్రామానికి చేరుకున్నారట. వారికి ప్రభుత్వంనుండి, ఇతర సంస్థలనుండి సహాయం అందుతూంది కానీ ఇంతవరకూ ఎవరికీ రాశలం ఇవ్వక పోవడంవల్ల బాధాతులమౌనవే వందు కొంటున్నారని శ్రీ మాధవరావు వ్రాస్తున్నారు.

అంతకంటే వ్యాకులు విచారకమైన సంగతేమిటంటే— అక్కడింకా మృతదేహాలు, పశుకళేబరాలు పడివున్నాయట. 12 తేది ఉదయం మన విద్యార్థులు నాలుగుకళేబరాలను ఖననం చేశారని మాధవరావు తెల్పుతున్నారు. గృహనిర్మాణానికి అవసరమైన సరంజామాను మన విద్యార్థులు పంచిపెడుతున్నారు, రోడ్డు వెయ్యడంలో సహాయపడుతున్నారు.

తుఫాను బాధితుల సహాయ నిధి

మనజిల్లానుంచి కలెక్టరు శ్రీ సి అర్జునరావు 15 అధికారబృందాలను తీసుకెళ్ళారు. వాళ్ళు పోయినతర్వాతనే ప్రభుత్వపరంగా సహాయక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, వారిద్వారానే డబ్బుపంపకాలన్నీ జరగడం మొదలయిందని, మాధవరావు రాస్తున్నారు.

ఇక, తుఫాను బాధితుల సహాయార్థం జిల్లాలో విరాళాలవసూళ్ళు ముమ్మరంగానే సాగుతున్నాయి.

ఈ వారంలో పెద్దమొత్తం విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు, సిబ్బంది యిచ్చిన రు 27,967. తర్వాత చెప్పుకోదగింది—నెల్లూరు మెట్రిన్స్ క్లబ్ 10 వేలు.

మనజిల్లానుంచి కాటాకు ప్రతిరోజూ తుప్పతిప్పలుగా ఎగుమతి అవుతూంది. ఇప్పటికి 274 లారీల కాటాకు, 16 లారీల దవకలు, ఒకలారీ గడ్డి, ఒకలారీ కర్రలు పంపారు.

కలెక్టరుకు చేరినవి

ఉదయగిరి బి డి ఓ. ద్వారా రు 4662, పొదలకూరు బి. డి. ఓ ద్వారా రు 3286, ఇందుకూరుపేట సమితిసిబ్బంది రు 1145, డి. కె. డబ్ల్యు కాలేజి రు 4326 నెల్లూరు పాలిటెక్నిక్—విద్యార్థులు రు 835, సిబ్బంది రు 295; సిమెంటు డీలరు మెంటా రామయ్య, వుజాలాని గ్రామస్థులు, కురుగొండ ఎలిమెంటరీ పాఠశాలతల రు 116లు, టి.ఎ. సెంటర్స్—పెద్దచెరుకూరు రు 373, కోడూరుపాడు రు 258, మనుబోలు రు 208, ములుమూడి రు 130, ముత్తుకూరు రు 139, వెంటపాలెం రు 190 కనుపర్తిపాడు రు 170; ఇందుకూరుపేట సమితి స్కూళ్ళు—నక్కావారిపాలెం రు 30, వెంగళ్రావునగర్ రు 71, చిన్నపల్లిపాలెం రు 50, కోడూరు రు 40, తోటపల్లి గూడూరు రు 48, కామరిక రు 100, కాటితోట రు 55, కొండాయపాలెం రు 25, పాట్టిపాలెం రు 55, ఇందుకూరు పేట రు 185, కొత్తకోడూరు రు 40, ముత్యాలపాడు రు 10, సాత్ రాజాపాలెం రు 26; ప్రైమరీహెల్త్ సెంటర్లు—తోటపల్లిగూడూరు రు 48, వరిగొండ రు 90, మైపాడు రు 139; జగదేంపేట సోషల్ వెల్ఫేర్ స్కూలు 19; ఆ. ప్రై స్కూళ్ళు—నరుకూరు రు 25, చింతారెడ్డిపాలెం రు 128; ఎల్. ఎఫ్ డిస్పెన్సరీలు తోటపల్లిగూడూరు 84, గోపూరురు 50; ఎలిమెంటరీస్కూళ్ళు—ఎల్లాయపాలెం రు100, ఉరుగొండ రు 116, కొత్తవెల్లంటి రు 147, కందమూరు రు 12; పంచాయితీ ఇ. ఓ లు—అమ్మవారిపేట రు 30, పొదలకూరు రు 36, వింజమూరు రు 84, ఎల్లాయపాలెం రు 85, వాకాడు రు 25, చెన్నూరు రు 86, తురిమెర్ల అదర్సయువక మండలి రు 60; నెల్లూరు శ్రీ సాయి కట్టుపనిపాఠశాల రు 15, వెంకటాచలం సమితి వర్క్ ఇన్స్పెక్టర్లు రు 19, కలివెలపాలెం లార్డ్ సైడా కో. క్రెడిట్ సొసైటీ రు 100, పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్ ఆఫీసు రు 45, వెంకటగిరి ఆర్యవైశ్య సంఘం రు 201, చేనేత అభివృద్ధిశాఖ డిప్యూటీడైరెక్టరు రు 53, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టరు రు 125, అన్నారెడ్డిపాలెం యువకమండలి రు 132.

సూళ్ళూరుపేట: లయన్స్‌క్లబ్బు రు3000, జూనియర్ కాలేజి రు2077, తాలూకాఫీసు రు 688, సబ్‌ట్రెజరీ రు 135, సబ్ జిస్ట్రారు రు 82, బాలికోన్నత పాఠశాల రు 205, జిల్లా మునసబుకోర్టు రు 425, కమర్షియల్ బాంకు రు 224; తంతితపాలా శాఖ రు 139, గ్రామపంచాయితీ రు 262, సిండికేట్ బ్యాంకు రు 224, సెంట్రల్ బ్యాంకు రు 300, పాకసంబంధశాఖ రు 45, యంగ్‌మెన్స్ రిక్రియేషన్ క్లబ్ రు 1116, మర్చెంట్స్ అసోసియేషన్ రు 2000, పారాధ్యాయసంఘం రు 532.

జనతాపార్టీ వసూళ్ళు

జనతాపార్టీ వసూళ్ళు నియోజకవర్గాల వారీగా ఇవి: సర్వేపల్లి—పువ్వాడు చంద్రశేఖరరెడ్డిద్వారా రు12,500 ఆత్మకూరు—ఆర్. చెంచుమిలురెడ్డిద్వారా రు2000, కోవూరు—జి. రాధాకృష్ణారెడ్డి ద్వారా రు 2000, వెంకటగిరి — పాదిలేటి వెంకటస్వామిరెడ్డి ద్వారా రు 5000, మిగతవి: నాయుడుపేట టౌన్‌యూనిట్ — కె. వి. కృష్ణయ్యద్వారా రు 2500, వరిగొండ - కోడూరు కోటారెడ్డి రు 1000, నె. జి. యువజనతా రు 2000, నవలాకులతోట యూనిట్ రు 1600.

అఖిలపక్ష సంఘం

పేరుకు అఖిలపక్షసంఘమేగానీ, ఇందులో అఖిలపక్షాలులేవు. అంతకన్నా పొరపాటు అనడం ఉచితం. వారి వసూళ్ళు—మెట్రిన్స్‌క్లబ్ 10 వేలు ఈసంఘా నికి జమ అయింది.

డి. వి. ఎస్. అండ్ సన్స్ లైట్ మర్చంట్స్, ప్యారడైజ్ వైన్స్, నిర్మలా రెస్టారెంట్, స్టాండర్డ్ ఇంజనీరింగ్‌కంపెనీ, జనార్దన ఏజన్సీస్ తలా రూ. 116 లు; విజయా వైన్స్ రూ. 100; రైతుడిపో, ఆంధ్రా ఆప్టికల్స్, రామా ఆప్టికల్స్ తలా రు 58; రావిప్రోలు సుబ్బలక్ష్మమ్మ రు 100; దుర్గా సైకిల్ రేడియో హౌస్, బాలాజీ టూల్స్ కంపెనీ చెరి రు 60; ఆంధ్రా కాస్మటిక్ స్టోర్సు రు 52, రామకృష్ణా పర్దిషైర్స్ రు 26, కళ్యాణి టెక్స్‌టైల్స్‌ లావార్ ల్యాండ్రి, వైన్‌మర్చంట్ ఎం. వేణుగోపాల్, కనుపర్తి సరస్వతమ్మ తలా రు 25; డీలక్స్ టైలర్స్ రు 20; నె. జి. షెడ్యూల్డు కులాల ఉద్యోగుల సంక్షేమసంఘ సభ్యులు, ఎస్ సత్యనారాయణమూర్తి, వి. పిచ్చయ్య, వి. సరోజ, వి. కోటేశ్వరరావు తలా రు 50; డి. అశోక్‌కుమార్ రు 40, కె. లక్ష్మయ్య, సి. హెచ్. అనంతయ్య, ఎం. వరదయ్య తలా రు 25; ఎం. వరంధామయ్య, కె రాధాకృష్ణయ్య, ఆర్. వి. శేషయ్య నాయుడు, ". పాండురంగయ్య, కె. పెండలయ్య, బి. రమణయ్య, టి.ఆర్.టి. నాయుడు, ఏ. కమలాకరరావు, సి. ఎల్. నారాయణరావు, ఎ. పుండరీకాక్షం, జ్వాలా కృష్ణయ్య తలా రు 20; మిగతావారి విరాళాలతోకలిసి మొత్తం రు 868.

ఇతర విరాళాలు

నిడిగుంటపాలెం జి వ. హైస్కూలు టీచర్లు విద్యార్థులు రు 400 లు యిచ్చారు, చుట్టుప్రక్క గ్రామాల్లో రు 1274 లు వసూలు చేసి మొత్తం ముఖ్యమంత్రినిధికి పంపారు. వి. ఆర్. కాలేజి ఫైనల్ బి. కాం, మొదటి బి కాం. ఇ సెక్షన్ విద్యార్థులు రు 440 లు యిచ్చారు. ఇందుకూరుపేట రిక్రియేషన్‌క్లబ్బు రు 216, గ్రామకమిటీ రు 671. ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ షెడ్యూల్డు కాస్ట్స్ ట్రైబ్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రు 446. ఆంధ్రలో మూలపేట వేద సంస్కృత కళాశాల విద్యార్థులది రు394-5 మనుబోలు స్వాతంత్ర్యయోధుడు దొడ్ల వెంకటసలమయ్య రు 100, కరటంపాడు జి వ. హైస్కూలు టీచర్లు రు 315, ముత్తుకూరు జి. వ. హైస్కూలు టీచర్లు రు 306, విద్యార్థులు రు 300, చినచెరుకూరు హరిజనవాడ రు 125, అరవపాలెం జి వ. హైస్కూలు విద్యార్థులు రు 726, టీచర్లు రు 228

గూడూరు రోటరీక్లబ్బు రు 2100, పెల్లేటి రామిరెడ్డి క్లబ్బు రు 2001; సి. వి. సి మైనింగ్ కంపెనీ, యూనివర్సల్ ఎంటర్‌ప్రైజెస్ చెరి 2 వేలు; రోలండ్ మినరల్స్ రు 1116, లక్ష్మిమైకా ఇండస్ట్రీస్, బెంగాల్ మైకా స్టాక్‌కంపెనీ చెరి రు 501; భూమికనకాబ్యాంకు రు 2346, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ రు 1100, భవానీశంకర్ మైకామైన్ సిబ్బంది కార్మికులు రు 701, ఎన్ ఎస్ రెడ్డి అండ్ కంపెనీ రు 350, యూనివర్సల్ ఎంటర్‌ప్రైజెస్ సిబ్బంది రు 216, ముత్యాలపేట వ్యాపారులసంఘం రు 300, ఓవ్యశివన సమాజం, ఎం. బాలాజీసింగ్ చెరి రు 101, కరేటి లక్ష్మి నరసారెడ్డి రు 60 లు.

కోవూరు తాలూకా లేగుంటపాడు, ఇనమడుగు, వేగూరు గ్రామాల యువకులు 30 బస్తాల బియ్యం, 4 వేలకుపైగా గుడ్డలు వసూలుచేసి, ఒక స్పెషల్‌బస్సులో దివి తాలూకాలో పంచివచ్చారు. గూడూరు తాలూకా కొత్తపాలెం జి. వ. సంస్కృతోన్నత పాఠశాల సంస్కృత పండితుడు టి. వి. రామానుజాచార్యులు రు 150, వి. ఆర్. కాలేజి లెక్చరరు సి రాధాకృష్ణ రు 50, మూలపేట అనుకాశ వరమేశ్వరి దేవాలయ పాలకవర్గం రెండువేల రూపాయల ఖరీదుచేసే గుడ్డలు పంపారు. చెన్నపల్లిపాలెం జి. వ. హైస్కూలు టీచర్లు, విద్యార్థులు చరినర గ్రామాల్లో తిరిగి రు 1278 లు, గుడ్డలు, బియ్యం సేకరించారు; సిబ్బంది రు 288 యిచ్చింది.

గూడూరు ఎన్. బి. ఆర్. కాలేజి లెక్చరర్లు విద్యార్థులు 2842 లు యిచ్చారు. మేగాక ఎన్. సి. సి. ద్వారా రు 1949 లు, 3 వేల రూపాయల విలువచేసేగుడ్డలు వసూలు చేసి పంపారు. గూడూరు జి. వ. బాలికోన్నత పాఠశాల రు 903, ఆర్బన్‌బ్యాంకు రు 250, గవర్నమెంట్ పాలిటెక్నిక్ రు 6181, చిల్లకూరు యూత్ అసోసియేషన్, ఫ్రెండ్స్ లీగ్ రు 120, సుప్రభాత్ పబ్లిక్‌స్కూలు రు 162. ★

రాష్ట్రపతిపాలన

(మొదటిపేజీతరువాయి)

ఖించకుండా ఆపిన రాజ్యసభలో కాంగ్రెసు పార్టీ బలం వ్యర్థం అవుతుంది అనేది కూడా వారికి, అగ్రనాయకులకుకూడా తెలుసు.

అయినా కాంగ్రెసు దీనికను అనే మార్గం లేదా? సమష్టి నాయకత్వ స్వస్తిచెప్పడమేనా మార్గం? సమష్టి నాయకత్వం పేరుతో ఇందిరాగాంధీని ఏకాకిగా చేయాలని, ఆమెను పార్టీ నాయకత్వం దూరం చేస్తున్నద మిషటువ సమష్టి నాయకత్వాని శ్రీమతి గాంధీ నిర్వీర్యం చేయాలని ప్రయత్నించి నన్నాళ్ళూ ఈ నివ్వు చల్లారదు. కాది రాష్ట్రాలలో ఈ నివ్వారవ్యలు కొంపలు అంటుకోక మానవు.

జాతీయస్థాయిలో ఒక నిర్దుష్టమైన విధానం వచ్చేవరకు మన రాష్ట్ర రాజకీయాలు ఒక్కునపడవు. ఎన్నికలు జరిగే వరకు ఇదేపరిస్థితి.

కోళ్ళ పెంపకందార్లకు హెచ్చరిక

మాకు తమిళనాడుకో

డైమండ్ హేచరీస్

12/3, లాల్ బాగ్ రోడ్డు— బెంగుళూరు.

వారు అనుబంధ సంస్థ కాదన్నీ, వారు తమిళనాడు యేరియానందు మా 'పూనా పెర్ల్స్' అమ్ముటకు హక్కులేదనిన్నీ, వారితో పిరిధమైన లావాదేవీలు జరిపినను, మేము బాధ్యులముకాదని ఇందుమూలముగా మా ఖాతాదారులు, అభిమానులు గమనించకోరుతాము.

పూనా పెర్ల్స్ పౌల్ట్రీ బ్రీడింగ్ ఫార్మ్స్

అండ్ హేచరీస్

హెడాప్సర్ - పూనా 411028.

Grams : PEARLS TEL : 7177 & 7477

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల, విద్యుత్‌శాఖ నీటిపారుదల విభాగము

ఇరిగేషన సర్కిల్, నెల్లూరు 3.

చిట్ టెండరు నోటీసు

నెం. 33/77-78

పనిపేరు: నెల్లూరు జిల్లా, సూళ్ళూరుపేట తాలూకా, మిజూరు, ఎలిగాడు దీవుల లోని భూములకు, నీటిపారుదల వసతి కల్పించుట.

పైపనికి పిలువబడిన టెండర్లు ఈక్రిందివిధముగా సవరించబడినవి.

టెండర్లు తీసుకొనుటకు పొడిగింపబడినతేది 21—1—78

టెండర్లు స్వీకరించుటకు పొడిగించినతేది 11—1—78

దరఖాస్తులు స్వీకరించుటకు పొడిగించినతేది 11—1—78

టెండరుఫారములు లభ్యమగుకాలము 16—1—78 నుండి 19—1—78 వరకు

ఇతరషరతులలో ఎట్టిమార్పులేదు.

కె వి. రామమోహన్,

సూపరింటెండింగ్ ఇంజనీరు, ఐ అండ్ సి. డి. ఇరిగేషన సర్కిల్, నెల్లూరు-3.

మత్తుమందు చల్లిందా? మంత్రప్రయోగం చేసిందా?

(2 వ పేజీ తరువాత)

ఏ క్షణానికాక్షణం రెండుముక్కలు కాబోతున్నదనిపిస్తున్నది, మరుక్షణంలో సర్దుబాటైపోతున్నది. వార్తాపత్రికలు ఈ రోజిచ్చిన శీర్షికను రేపు మార్చుకోవలసి వస్తున్నది. ఈ ప్రసవవేదనను కాంగ్రెస్ ఎన్నిరోజులు అనుభవించవలసివస్తుంది? ఈ బాధను దేశం ఎన్నిరోజులు చూడవలసివస్తుంది? ఆఖరుకు పుట్టబోయేదిఆడా మగా? కాంగ్రెస్‌కు తనస్థితి తనకే అగోచరంగావుంది!

రెడ్డికమిషన్ నోటీసు వుపసంహరింపబడితే ఒక పెద్దగండం గడిచినట్లనిపించింది. షా కమిషన్ విచారణలో కాంగ్రెస్‌వాదుల పైన విరిపై వర్కింగ్ కమిటీ ఒక మార్గాన్ని నిర్దేశిస్తే, రెండువర్గాలు ఒకదానికి వద్దాయనిపించింది. కర్ణాటక కుస్తీలో వస్తాదులైన అర్సు-పాటిల్‌ను ఢిల్లీ పట్టుకొచ్చి, ఒక రాజీపథకాన్ని సూచిస్తే, సర్దుబాటయిపోయిందనుకున్నాము. తిరగమూస్తే కథ మళ్ళీ మొదటికివచ్చింది. మళ్ళీ అదే ఉత్కంఠ- కాంగ్రెస్ ఐక్యంగావుంటుందా? చీలిపోతుందా?-అదే పాతప్రశ్న!

కర్ణాటక సమస్య కాంగ్రెస్‌భవిష్యత్తుకే ముప్పుఅయిందా అనిపిస్తుంది. అటు ముఖ్యమంత్రి అర్సు, ఇటు పి సి సి అధ్యక్షుడు పాటిల్ ఇద్దరూ బరితెగించి వ్యవహరిస్తున్నారు; కాంగ్రెసు మానాన్ని కడిగివేస్తున్నారు. పాటిల్‌నాయకత్వం అర్సును ముఖ్యమంత్రిగా దించేస్తున్నామని, కాంగ్రెసునుండి తరిమేస్తున్నామని బెదిరిస్తుంటే; అర్సు ఇక కాంగ్రెసు ఏకంగావుండబోదని ప్రకటిస్తున్నారు. కాంగ్రెసు అధికారాన్ని చెరిసగం పంచుకున్నట్లు వీరిద్దరు వీరవిహారం చేస్తున్నారు. ఒకరిది బ్రహ్మానందరెడ్డిగారి తరఫు, ఇంకొకరిది ఇందిరాగాంధీ కంఠం. ఢిల్లీలో ఆరెండునోళ్ళు మూసినా, బెంగుళూరులో ఈ రెండు నోళ్ళు మూతబడటంలేదు. కర్ణాటక కారణంగానే కాంగ్రెసు చీలిపోతుందా అనేంత తీవ్రంగా తయారైంది ఆ సమస్య. కాంగ్రెసు కార్యవర్గం దాన్ని పరిష్కరించలేకుంటే, కాంగ్రెసు చీలికను అనివార్యం చేసినట్లే అవుతుంది.

అది కర్ణాటకకు సంబంధించినసమస్యే అయితే, అర్సు-పాటిల్ వివాదమే అయితే ఈరూపాన్ని పొందివుండదు, ఇంతవరకు వచ్చివుండదు. అది ఢిల్లీలో రెండువర్గాల అగ్రనాయకులతో ముడిబడింది కాబట్టే ఈ దశకు వచ్చింది. అర్సు, పాటిల్ ఢిల్లీ నుండి ఆడింపబడుతున్న తోలుబొమ్మలు మాత్రమే! కర్ణాటకకు సంబంధించి అర్సు వాదంలో కొంత న్యాయం వుంది. ముఖ్యమంత్రి విరోధి అయిన పాటిల్‌ను దురుద్దేశ్యంతో బ్రహ్మానందరెడ్డి పిసిసిఅధ్యక్షుడుగా రుద్దారు. పి సి సి అధ్యక్షుణ్ణి ఎన్నుకోవాలని అర్సు వాదం. అదేవివాదానికిమూలం. కర్ణాటకలో ముఖ్యమంత్రి వ్యతిరేకుణ్ణి పి సి సి అధ్యక్షుణ్ణి చేసిన బ్రహ్మానందరెడ్డి, ఆంధ్రలో ముఖ్యమంత్రికి అనుకూలుడైన ఒక బొమ్మను పి సి సి అధ్యక్షుడుగా ప్రతిష్ఠించారు! ఒకరాష్ట్రంలో ఒకనీతి, ఇంకోరాష్ట్రంలో ఇంకో నీతి ఏమిటి? కర్ణాటకలో పి సి సి అధ్యక్షుణ్ణి ఎన్నుకోవాలంటే అంగీకరించలేదు. ఆంధ్రలో అందరి అభిప్రాయానుగుణంగా నిర్ణయించమంటే సమ్మతించలేదు. ఢిల్లీలోమాత్రం సమష్టినాయకత్వం, అంతరంగిక ప్రజాస్వామ్యం అంటూ బ్రహ్మానందరెడ్డి, ఆయన వర్గీయులు నీతులుచెప్తారు! బ్రహ్మానందరెడ్డి వర్గంవారు చెప్పే ఈ నీతులు ఇందిరాగాంధీని పతనంచేయడానికి వుద్దేశించినవేకాని, అందరివిషయంలో అనుసరించేవి కావనే దృఢమైన అభిప్రాయం ఒకటి ఏర్పడిపోయింది. అంతేకాదు, ఇందిరాగాంధీకి మళ్లీ సంస్థలో ప్రాధాన్యం యిస్తే తమందరినీ మింగివేస్తుందని నాయకులందరికీ భయం, ఇప్పుడు సందు దొరికితే తమను తొక్కివేస్తారని ఇందిరాగాంధీ వర్గీయుల అనుమానం. ఈ భయ సందేహాలమధ్య కాంగ్రెస్ కొట్టుమిట్టాడుతున్నది!

దసాయ్ - కమలాపతి త్రిపాఠీలను కలుసుకోవలసిందిగా కాంగ్రెస్ కార్యవర్గం అర్సును కోరింది. అర్సు నిరాకరించారు. 10 తేదీ తిరుగా సమావేశమైన కార్యవర్గం ఈ సమస్యను నాలుగుగంటలపాటు చర్చించింది. ఎటువంటి నిర్ణయమూ లేకుండా ముగిసింది. అంటే బలాబలాలు తేల్చుకోకుండా ముగిసిందన్నమాట. ఇప్పుడేమవుతుంది? ఇందిరాగాంధీ వర్గంవారు కార్యవర్గాన్ని మళ్ళీ సమావేశపరచమంటున్నారు. బ్రహ్మానందరెడ్డి సమావేశపరుస్తారా? సమావేశపరిస్తే, అప్పుడేంజరుగుతుంది? ఓటింగుతో సమస్యను పరిష్కరిస్తారా? ఈలోగా సామరస్యసాధనాన్ని వెతుకుతారా? కార్యవర్గంలో ఓటింగు జరగడమంటే, కాంగ్రెస్ చీలిపోవడమేనా? కాంగ్రెస్‌నుండి చీలి వేరేపార్టీ పెట్టవలసిందిగా ఇందిరాగాంధీమీద ఆమె అనుయాయుల ఒత్తిడి ఎక్కువగానే వుంది. ఒత్తిడి తెచ్చేవారిలో మొదటివాడు అర్సు. కాని ఆమె తొందరపడుతున్నట్లు లేదు. కాంగ్రెస్ చీలిక ఆమె అనుయాయులకు ముఖ్యంకావచ్చు; కాని ఐక్యత ఈ నాటి పరిస్థితుల్లో ఆమెకు అత్యంత అవసరం. అట్లనే బ్రహ్మానందరెడ్డి వర్గీయులూ తెగతెంపులకు సిద్ధంగా వున్నట్టులేదు; ఇందిరాగాంధీ సామాన్య జనరంజకత సంస్థకు అవసరం. అర్సుకు వ్యతిరేకంగా గవర్నరు వద్దకు నడవాలనుకున్న అరవైమంది కర్ణాటక కాంగ్రెస్ శాసనసభ్యుల కార్యక్రమం వాయిదా పడటం దీనినే సూచిస్తుంది.

ఈ క్షుద్ర రాజకీయాలు కాంగ్రెసును కర్తవ్య విముఖం చేస్తున్నాయి. ఉత్తరదేశంలో ఉపఎన్నికలు, త్రిపురలో సాధారణ ఎన్నికలు జరుగుతున్నాయి; ఒక్క కాంగ్రెస్ నాయకుడూ ప్రతిష్ఠాకరమైన ఆ ఉపఎన్నికల చెంతకుపోవడంలేదు. జనతాలోని లుకలుకలను వుపయోగించుకోవడంలేదు. రెండు నెలలలో దక్షిణాది నాలుగు రాష్ట్రాలలో ఎన్నికలు రానున్నాయి. వాటి విషయమూ పట్టించుకోవడంలేదు. అస్థిర రాజకీయాలతో చావకుండా బ్రతకకుండా వుండేదానికంటే; ఐక్యంగా నిలవగలగడమో, లేకుంటే ముక్కలైపోవడమో తేలు అనే తెగింపు తత్వం ప్రతి కాంగ్రెసువాదిలోనూ కలుగుతున్నది.

* * *

షా కమిషన్ టర్కుమాన్‌గేట్ వగైరా అత్యాచారాలమీద 13 తేదీ విచారణ ప్రారంభించింది. కాంగ్రెస్ కార్యవర్గ ఆదేశాన్ని ధిక్కరించి మొన్న హెచ్. ఆర్. గోఖలే సాక్ష్యమిచ్చాడు, ఇప్పుడు ఒక మాజీ ఉపమంత్రి మోహిశీ సాక్ష్యమిచ్చుటకు నిర్ణయించుకున్నాడు. ఇలాంటి వారు ఇంకాఇంకాకూడా వుండవచ్చు.

గతవారంలో ఎమర్జెన్సీకి ముందు పరిస్థితులు, మీసా అరెస్టులకు సంబంధించి సాక్ష్యాలు సేకరించడం జరిగింది. జగజీవన్‌రాం, బహుగుణ, గోఖలే, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నరు కిషన్‌చంద్, మాజీకేంద్రమంత్రి-మాస్కోలో మన రాయబారి గుజ్రాల్, ఇంకా కేంద్రరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, సి. బి. ఐ., పోలీస్ వున్నతాధికార్లు సాక్ష్యమిచ్చినవారిలో వున్నారు. వీళ్ళందరిసాక్ష్యాలు చదువుతుంటే ఇందిరాగాంధీమీద కోపంరావడంలేదు; అంతమంది హేమాహేమీలు ఇంత చవటలైపోయినందుకు రోతకలుగుతున్నది. ఢిల్లీ లెఫ్టినెంటు గవర్నరు కిషన్‌చంద్ షా ప్రశ్నలశరాఘాతానికి తట్టుకోలేక "అన్ని మాటలెందుకు, ఒక్కమాటలో మేము కీలుబొమ్మలుగా వ్యవహరించాం" అని వున్న సంగతి కుండబద్దలు కొట్టినట్లు చెప్పివేశాడు. ఈయనొక్కడేకాదు, ప్రధాన కార్యదర్శులు, పోలీస్ అధికార్లుకూడా ఈ విధంగానే చెప్పారు. చట్టాలు, నిబంధనలుకాదు; ఆదేశాన్ని తుచ తప్పకుండా అమలు జరపడం ఎట్లా అనేదొక్కటే మేము పరిగణనకు తీసుకున్నాం అనివారు చెప్పారు.

జగజీవన్‌రాం ఎమర్జెన్సీప్రకటన విషయం తర్వాతనే తనకుముందు తెలియదన్నాడు. బహుగుణ, గోఖలే వగైరాలంతా కూడా అదేచెప్పారు. బ్రహ్మానందరెడ్డి వంటి ఒకరిద్దరు కేంద్రమంత్రులకు, ఒక అరడజనుమంది ముఖ్యమంత్రులకుతప్ప ఇంకెవ్వరికీ ముందుతెలియదని విచారణలో వెల్లడైనదాన్నిబట్టి తెలుస్తుంది. కాని తమకు ముందుచెప్పనందుకు వీళ్ళేమిచేశారు? నిరసన తెలిపారా? సహాయ నిరాకరణం చేశారా? ఏ త్యాగానికైనా సిద్ధపడి ఈ నిరంకుశచర్యను ప్రతిఘటించుటకు పూనుకున్నారా? ఎమర్జెన్సీబిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి సమర్థిస్తూ మాట్లాడినవాడు జగజీవన్‌రాం. బహుగుణ జరిపించినన్ని 'మీసా' అరెస్టులు మరే ముఖ్యమంత్రి జరిపించలేదంటారు. రాజ్యాంగ సవరణల విషయంలో గోఖలేగారి పాత్ర తెలిసిందే!

ఇందిరాగాంధీ వీళ్ళందరిమీద మత్తుమందు చల్లిందా? వీరందరిమీద మంత్రప్రయోగం చేసిందా? లేకుంటే ఇంత పేరుమోసినవారు, స్వాతంత్ర్య యోధులు, ప్రజాస్వామ్య ప్రియులు ఒక్కవ్యక్తికి కీలుబొమ్మలు కావడమేంటి? వింతగానూ, విడ్డూరంగానూ లేదూ? ఎమర్జెన్సీ నేరస్తురాలు ఇందిరాగాంధీ; సందేహంలేదు. కాని వీరందరూ నిర్దోషులా? ★

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయివారల

దేవస్థానం – జన్నవాడ.

తే 24-12-77 దిన శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయివారలకు

పూలంగిసేవ, కళ్యాణం

వెండి నందిసేవ జరుగును

గాన భక్తులెల్లరు విచ్చేసి, శ్రీవార్లను దర్శించి, తరించ గోరుచున్నాము:

ఉభయకర్తలు
శ్రీ పాములూరు రఘురామరెడ్డిగారు
శ్రీ పాములూరు చంద్రశేఖరరెడ్డిగారు
పార్లపల్లిగ్రామం – కోవూరుతాలూకా

ఇట్లు,
దేవస్థాన పాలకవర్గము.

శివారెడ్డి పద్యాలు

కాంగ్రేస్లో ముసలం

మునుపుటాలలేదు ముసలమ్ము బుట్టింది
కల్తిబడిపోయింది కాంగిరేసు
కూటినీళ్ళకొరకు కుస్తీలు బడతారు
కుమ్ములాడుతారు క్రొత్తగాడు!

మైపచ్చెకట్ట, పదికాలములపాటు
వుండెకట్ట త్వరలో పూడిపోద్ది
ఖూనిజేసినారు క్రొత్తపాతాజేసి
గోంగట్టినారు గోవిందవ్వి!

చిన్నతనముజెపితె నిన్నమొన్నటిదాక
కాంగిరేసు, రంగుకలరు చేంతి
యింతలోనె తండ్రి గొంతైనగోస్తారు
నమ్మరానివీళ్ల నాయకులను

పదవులంటెజాళ్ళ, పవరంటె ఆదుర్దా
వుంటె తప్పగాదు, వుల్లాసిద
పనికిరాదు, తల్లిపాల్తాగిపైకొచ్చి
తగునె రొమ్ముగ్రుద్ద తండ్రులార!

పార్టీపేర చెప్పి పైకెక్కిపోతారు,
యెక్కినాకకళ్ళు మొత్తుబడవు,
పైనజేరి ధర్మపన్నాలచెవుతారు
యిదొకరకముజబ్బు యేలికలకు!

కమ్యూనిస్టుపార్టీ కలగూరగంపైన,
క్రొత్తదైన జనత కొంతమెరుగు
ఎన్నికల్లొకలిసి యేకంగవుంటారు
వొడిపోనిపెట్టి వుత్తదాం!

ఎన్నికల్లొగెలిచి యెక్కాక సింహాస
నమ్ము, చేయితిక్కినాక కొల్ల్యు
తన్నుకోండిమీరు తంటాలుబడుకోండి
పట్టుకోండిబాట్లు పైనకేం!

కాళ్ళు విరగగొడితె కాంగ్రేసుపడిపోతె
పడక వెడితె, లేదు ప్రగతిసుగతి
కొలుకోదుజనత, కుక్కతింపిన విస్త
రౌద్ధి, రక్తపాతమౌద్ధి యిండ్య!

రంగనాయక శతకం

మామూలు పండితులవని
కామేశ్వరరావు! లెక్కకట్టానను, నీ
సామర్థ్యమన్నియీకుము
యేమనిబ్రాయాలె తూకమెప్పెయ్యాకే?

అన్నీ చంపకమాలలె,
అన్నీ నవరత్నఖచిత ఆభరణాలె
అన్నీ అన్నెముద్దుల
కన్నెగులాబీలు.

కంద రామాయణము

కమనీయము నీ కైతలు
రమణీయము నీదు కందరామాయణ కా
వ్యము నవనీతము మధురము
నమిలిచూడ నాకతోచినది యెదొబ్రాశా.

సినిమపాటలకై చేతినిండాడబ్బు
పేరపూళ్ళనాళ్ళ, పెద్దకారు,
రాదునయ్యాపైన రాముడ్ని స్తుతియిస్తె
గొప్పచేసిరాస్తె తిప్పలంతె! ★

పంచాంగం

మూలకార్తె

డిశంబరు 15 తేది రాత్రి 12-23 గం. మొదలు 28 తేది రాత్రి 10-26 గం. వరకు మూలకార్తె వుండును.

వైకుంఠ ఏకాదశి

డిశంబరు 21 తేది మార్గశిర శుద్ధ ఏకాదశి బుధవారం ముక్కోటి ఏకాదశి

ధనుర్మార్గశిరము

ఇది శూన్యమాసముకాదు. జనవరి 9 తేది వరకు ధనుర్మార్గశిరము.

ధనుష్పుష్యము

ఇది శూన్యమాసము, జనవరి 13 తేది వరకు ధనుర్పుష్యము.

డిశంబరు తిథులు

17 శని సప్తమి ఉ. 9-44 గం. వ.
18 ఆది అష్టమి ఉ 9-06 గం. వ.
19 సోమ నవమి ఉ. 8-58 గం. వ.
20 మంగళ దశమి ఉ 9-24 గం. వ.
21 బుధ ఏకాదశి ఉ. 9-53 గం వ.
22 గురు ద్వాదశి మ. 11-19 గం. వం.
23 శుక్ర త్రయోదశి మ. 12-55 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి. ★

ఆల్విన్ రెఫ్రిజిరేటర్లు

తగ్గింపు ధరలతో
ప్రతి ఫ్రిజ్‌తో
ఒక
ప్రెషర్ కుక్కర్
ఉచితం

బాబు
ఎలక్ట్రానిక్స్
కావువీధి - నెల్లూరు
ఫోను: 1212

విరాళాలు ప్రజలవి-
పేరేమో సినిమావారిది!

గోస్తా ఆంధ్రప్రాంతాన్ని అల్లకల్లోలం అతలాకుతలంచేసిన తుపాను బీభత్సం మానవజాతినంతటినీ అర్థం చేసినట్టే, సినిమా పరిశ్రమనుకూడా చలింపజేసింది. ఆంధ్రదేశానికి ఏ ఆపద సంభవించినా, సినిమాపరిశ్రమ చేతులు ముడుచుకకూడా లేదన్నది ఈ ముప్పయ్యేళ్ళ చరిత్రలో అనేకానేక సంఘటనలు రుజువు చేస్తున్నాయి. అలనాడు రాయలసీమ రాళ్ళసీమ అయి, కటిక కాటకంలో అల్లలాడిపోయినప్పుడు రామారావు, జి. వరలక్ష్మి, ఆత్రేయ, నాగభూషణం తదితరులు జోలె కట్టుకొని తెలుగుదేశంమీదిపడ్డి, ఊరూరూ తిరిగి, విరాళాలు ప్రోగుచేశారు. అనాటినుంచి ఎప్పుడేవిపత్తు కలిగినా సినిమా పరిశ్రమ తరలివస్తూనేవుంది. ఈసారికూడా ఆలస్యంలేకుండా, అహమహమిక అంటూ నటీనటులు ఈ ప్రజా కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

మొట్టమొదట కృష్ణ తనవిరాళం ధారాళంగా ప్రకటించారు. తన సంపాదనలో సగభాగం తుఫాను బాధితులకిస్తానన్నారు. అందరూ ఆనందించారు; అందరికంటే ముందడుగువేసి తెలాష్ అనిపించుకున్నాడని అభినందించారు. తర్వాత కృష్ణంరాజు తన 'అమరదీపం' వసూళ్ళతో ఇస్తున్నానన్నారు; తనకు తగినటువంటిదిగా విరాళం ప్రకటించారు. శోభన్‌బాబు ఒకసారి లక్ష యిచ్చేలు, మళ్ళీ యింకో లక్ష, తన సతీమణిపేరట మరోలక్ష- మొత్తం 16 వేలు విరాళమిచ్చి, తన ఔదార్యం ప్రదర్శించారు. 29 తేదీన జగ్గయ్య, రాజబాబు,

సినిమా

పద్మనాభం, చలం, ప్రభాకరరెడ్డి, శోభన్‌బాబు వగైరాలు సినిమా కళాకారులసంఘం తరఫున జంటనగరాల్లో భిక్షాటనచేసి 23 వేల రూపాయలు సేకరించి, ముఖ్యమంత్రి సహాయనిధికి సమర్పించారు.

ఇన్నీ ఒకఎత్తు అయితే, తెలుగు చిత్ర రంగానికి స్తంభాయమానంగా నిల్చిననాగేశ్వరరావు, రామారావు ఈనెల 14 తేదీ మంచి జంటనగరాల్లో భిక్షాటన కార్యక్రమం మొదలుపెట్టారు. 14 తేదీన తిరుపతి, 15న కడప, 16 కర్నూలు, 17 హైదరాబాదు, 18 వరంగల్లు, 19 ఖమ్మం, 20 రాజమండ్రి, 21 విజాజ, 22 కాకినాడ, -ఇదీ కార్యక్రమం. ఒక్కరోజైనా విడుదలలేకుండా, విరామం లేకుండా కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ప్రతికేంద్రంలోనూ ఉదయం నుంచి వీధుల్లో భిక్షాటన జరుగుతుందట; రాత్రిపూ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనవుతుంది. మళ్ళీ రాత్రికి రాత్రే బయల్దేరి ఇంకోకేంద్రానికి వెళ్తారు. అక్కడ మర్నాడు ఉదయం యథాప్రకారం కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఇది చాలా శ్రమతోకూడినపని. నిర్విరామంగా తొమ్మిదిరోజులు ప్రయాణం చెయ్యడమేశ్రమ. ప్రయాణంతర్వాత విశ్రాంతి అయినాలేకుండా, భిక్షాటన; తర్వాత విరామంలేకుండా సాంస్కృతిక ప్రదర్శనలు. నాగేశ్వరరావు, రామారావు ఈ కార్యక్రమాలను పకడ్బందీగా ఏర్పాటు చేశారు. వారితోపాటు జమున, జయప్రద, కాంచన, జయసుధ, దీప, రాజసులోచన, సూర్యకాంతం, ఛాయాదేవి, అల్లు రామలింగయ్య, జె. వి. చలం, పద్మనాభం, వేణుమాధవ్, సాక్షి రంగారావు, ధూళిపాళ, కాంతారావు, సంగీతదర్శకులు సి. రామచంద్ర, టి. చలపతిరావు, గాయకులు బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ, సుశీల వగైరాలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. టికెట్లు రు 100 నుంచి రు 10 దాకా పెట్టాముగనుక ఒక్కో కేంద్రంలో రెండు లక్షలైనా వసూలు కావచ్చునని ఊహిస్తు

—కొరవ 11 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

వి. టి. శ్రీనివాసులురెడ్డి పెదపుత్తేడు

జగపతివారి 'రామకృష్ణులు'లో అక్కినేని ప్రక్కన జయప్రద, రామారావు సరసన జయసుధ నటిస్తున్నారని పత్రికల్లో వచ్చింది. కానీ ఆ జంట మారితే బాగుండేది కదూ?

★ నేను నటుల్నిబట్టి నిర్ణయించను. పాత్రల్నిబట్టి నిర్ణయించాలి.

వి. మధుసూదనరావు అన్నారెడ్డిపాళెం

'చిల్లరకొట్టు చిట్టెమ్మ'లో సీతయ్యగా నటించినదెవరు?

★ గోకిన రామారావు.

సి. ఎస్. మురళీకృష్ణ నాయుడుపేట

మంజుల, వాణిశ్రీ కలిసినటించిన చిత్రాలేవైనా ఉన్నాయా?

★ లేవు.

పి. వేణుగోపాలరెడ్డి పెదపుత్తేడు

స్త్రీ గర్భవతి కావడం యాదృచ్ఛికం. కానీ సినిమాల్లో ఆ యాదృచ్ఛికాన్ని సహజంచేసి చూపెడుతున్నారు. మీరేమంటారు?

★ సినిమాల్లో నిజజీవితం చూపితే 'బోర్' కొట్టేస్తుంది.

ఎం డి. ఖాదర్‌హుసేన్ కావలి

మద్రాసు సినీకళాకారుల సంఘంలో చెలరేగిన దుమారం మాసిపోయినట్టేనా?

★ తాత్కాలికంగా మాత్రమే. ఈ తుఫాను నిధిసేకరణ కార్యక్రమాల్లో మళ్లీ చెలరేగవచ్చు.

కస్తూరి చిత్తూరు

'లవకుశ'లో లవకుశులుగా నటించిన వారు ఇప్పుడు సినిమాల్లో నటిస్తున్నారా లేదా?

★ నాగరాజు నాటకాలాడుతున్నాడు. మరొకాయన సంగతి తెలీదు.

రవికృష్ణ వెంకటాచలం

నాగేశ్వరరావు, కృష్ణమధ్య తగాదాలేమైనా ఉన్నాయా? పరస్పరం మాట్లాడుకోరా?

★ తగాదాలు అవసరమైనప్పుడు వస్తుంటాయి.

జి. వి. మోహన్‌రావు నెల్లూరు

ఎన్. టి. రామారావు తమిళంలోగానీ, హిందీలోగానీ నటించారా?

★ లేదు. కాని డబ్బింగ్ చేయబడిన చిత్రాలున్నాయి.

> **ప్రశ్నోత్తరావళి**
>
> పాఠకులు ప్రశ్నలను ఈక్రింది చిరునామాకు పంపాలి.
>
> 'శారద'
>
> 9A/2 దొరసామిగ్రామణి వీధి
>
> మద్రాసు 26

జె. భాస్కర్ కలిగిరి

రతి పైకిరాలేకపోయారు; జయప్రద పెద్ద తారయిపోయింది. కారణం?

★ 'స్టార్'.

జి. పెంచలయ్య పాము రు

జయప్రదకన్నా జయసుధ నాట్యం బాగాచేస్తుంది, బాగా నటిస్తుంది. అది తెలిసే రాజేంద్రప్రసాద్ తన 'రామకృష్ణులు'లో ఎన్.టి.ఆర్. ప్రక్కన జయసుధను నటింపజేస్తున్నారు. అవునంటారా కాదంటారా?

★ జయప్రదకన్నా జయసుధ బెటర్ ఆర్టిస్ట్ అనేది అంగీకరిస్తాను.

పి. సుదర్శన వంజీవాక

వాణిశ్రీ అసలు పేరేమిటి?

★ రత్నకుమారి.

★★★

ఎం. సాయిబాబా నాయుడుపేట

అసిస్టెంటు డైరెక్టర్లు, అసోసియేట్ డైరెక్టరుకు తేడా ఏమిటి?

★ అనుభవంలో, జీతంలో తేడావుంది.

ఐ. దయాకరరెడ్డి బుచ్చి

i ఈ సంవత్సరపు ఉత్తమనటి, బహుభాషాతార లక్ష్మి ఒకనాటి హీరో సిహెచ్ నారాయణరావు కుమార్తె అటగా?

★ తనతండ్రి నెల్లూరీయుడైన నిర్మాత దర్శకుడు వై. వి. రావు అని లక్ష్మి చెప్పింది.

ii అనేకచిత్రాల్లోహాస్యజంటగా నటించే రావికొండలరావు, రాధాకుమారి నిజజీవితంలో కూడా భార్యాభర్తలటనిజమా?

★ పూర్తిగా నిజం.

iii 'తరంమారింది' లో చక్కగా నటించిన శోభ చిరునామా తెలియజేస్తారా?

★ శోభ అడ్రసు కోసమే నేనూ గాలిస్తున్నాను

iv 'చిల్లరకొట్టుచిట్టెమ్మ'లో దర్శకుడు దాసరి నారాయణరావు పేరుచివర్న ఎస్. ఐ. ఎఫ్. డి. ఎ అనే డిగ్రీ తగిలించారు. ఏమి డిగ్రీ అది?

★ ఎస్. ఐ. ఎఫ్. డి. ఎ అంటే సౌత్ ఇండియన్ ఫిలిం డైరెక్టర్స్ ఎసోసియేషన్. దానికి దాసరి అధ్యక్షుడు.

కె. సుబ్రహ్మణ్యం సూళ్ళూరుపేట

బి. ఎన్. రెడ్డిగారి సాంఘికచిత్రాలు గూడవల్లి రామబ్రహ్మంగారి చిత్రాలకంటే ఉత్తమస్థాయికి చెందినవని నా అభిప్రాయం. మీరేమంటారు?

★ 'స్థాయి' విషయం అంగీకరిస్తాను. కాని ఇంతవరకు గూడవల్లి బ్రతికివుంటే అస్థాయిని చేరుకునేవాడే.

★

SALES & SERVICE
Kelvinator
REFRIGERATORS
&
VOLTAS
AIRCONDITIONERS
Reddy & Reddy
PHONES 1 666 & 1100
NELLORE

కోవూరులో
ఇల్లు అమ్మబడును
కోవూరు ట్రంకురోడ్డులో ప్రస్తుతం రామా ఫర్టిలైజర్సు ఉన్న భవనము. ఖాళీస్థలము అమ్మబడును.
—వివరాలకు—
పి. పోలిరెడ్డి బి. ఎ.
11-5-46 Red Hills,
HYDRABAD-4.

మంచి ఫ్యాన్సీషాప్
నెల్లూరు, గాంధీ బొమ్మ వద్ద గల ఫ్యాన్సీ షాప్ యివ్వబడును.
—వివరాలకు—
శారదా ఫ్యాన్సీస్
వెంగళరావు బిల్డింగ్స్ - నెల్లూరు.

శుభాకాంక్షలు

గూడూరు తాలూకా, కేసవరం గ్రామ మునసబు శ్రీ శే. చిట్టేటి రామలింగయ్య గారి రెండవ అల్లుడు, డా॥ కె. ముద్దుకృష్ణయ్య B. E., Hons., M. Tech P. H. D, లెక్చరరు, I. I. T. మద్రాసు, గారు వున్నతవిద్య Post doctorate fellow faculty of Engineering & applied science కొరకు Memorial University, New found land, Canadaకు 28-11-77 తేది సాయంత్రము మద్రాసు విమానాశ్రయం నుండి బయలుదేరి పోయినారు. వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

—బంధుమిత్రులు.

రామచంద్రపురం ప్రిన్సిపల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో

E. P. 285/76. O. S. 191/71

జగం చినసుబ్బన్న —వాది.

మోకన వెంకట్రావు —ప్రతివాద్దు

యీదిగువ షెడ్యూలు ఆస్తి డిక్రీబాకీ వసూలుచేయు నిమిత్తం పైకోర్టువారివలన తే 17-1-1978 ది పగలు 10½ గం.లు. లగాయతు వేలం వేయబడును.

— వేలంవేయబడు ఆస్తివివరం —

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా, వెల్ల గ్రామం కాలాడు నివేశన స్థలంకు హద్దులు:-

తూర్పు: గ. 29 మీ. 18 28 పట్టు కూటువారి భూమి. పడమర: గ. 16 మీ. 14.63 రాజవీధి. వుత్తరం: గ. 18 మీ. 16 46 మోకన అర్జునస్థలం. దక్షిణం గ 15 మీ-13.71 పి. డబ్ల్యు. డి. రోడ్డు.

సదరు హద్దులమధ్య స్థలం ఇందలి నానావిధ ఫలవృక్షములుసహా వేలం వేయబడును.

వాది కిమ్మత్తు రు. 500 లు.
ఆడినా కిమ్మత్తు రు 1500 లు.

—బుద్దవరపు సుబ్బారావు, అడ్వకేటు.

105 రోజులలో కోతకువచ్చు
2508, 14-44
మంచి వరివిత్తనాలు మావద్ద వున్నవి.
కావలసినవారు
మందిపాటి గోపాలరెడ్డి
కాకుపల్లి - నెల్లూరు తాలూకా

ప్రోనోట్లు, ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్లు, పాత కాగితాలను వదికాలాలపాటు పదిలపరచుకొనే సదవకాశం
జెరాక్స్
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఈ యంత్రంతో కాపీ చేయబడిన పత్రాలకు అటెస్టేషను అవసరం లేదు. ఈ అవకాశాన్ని వినియోగించుకోండి.
శ్రీ రాఘవ ఇన్‌స్టెంట్ కాపీయింగ్ సెంటర్
డి. సి. హరిబాబు
ఫోను: 649
16/29 జొన్నలగడ్డవారివీధి
(రాధా థియేటరువద్ద)
నెల్లూరు.

మిద్దెయిల్లు అమ్మకం
నెల్లూరు, సంతపేట బ్రాహ్మణవీధిలో అన్ని సౌకర్యములు గల మిద్దె ఇల్లు అమ్మకమునకు గలదు. అమ్మిపెట్టు మధ్యవర్తులు కూడా సంప్రదించండి. వివరములకు-
బి. బాలకృష్ణారావు
క్లర్కు, రీజనల్ ఆఫీసు,
P. A. S. H. L. W. C. S. Ltd.
ఎర్నేని మాన్షను,
గాంధీ నగరు - విజయవాడ-3.

In the Court of the District Munsiff Gooty

O. S. 46/1973 E. P. 247/75

యం వెంకటకృష్ణయ్య శెట్టి. సాకిన- గూటి. ఆర్. యస్. —వాది

డి.క్రిష్ణమూర్తి సా. గూటి, ఆర్. యస్. —ప్రతివాది.

పై నెంబరులోని వాది ప్రతివాదియొక్క షెడ్యూలు దాఖలా ఆస్తి యీకిందనుదహరించి వుండగా పైకోర్టువారియెదుట 28-12-77 తేదీన పగలు 11 గంటల నుండి సాయంత్రము 5 గంటలవరకు బహిరంగ యాలం వేయుదురు. కాన కావలసినవారు సవాలు చేసుకొనవచ్చునని యిందువల్ల తెలుపడమైనది.

— షెడ్యూలు —

గుత్తి తాలూకా, చిప్పెపల్లె మజరా, గూటి ఆర్. యస్. లో ప్రతివాది స్వాధీనానుభవములో వుండే యింటి బయలుకు చెక్కుబందివివరం- బాబు సర్కారుమిష్ యస్. నెం. 230/2, యు 2-86 ట్లు పైకి యు 0-19 ట్లు ఇంటికు చెక్కుబంది (తూ) అబ్దుల్ రషీద్‌సాబుస్థలము (ప) రహీము సాబు (గార్డు) స్థలము (వు) కర్నూలు రీడింగ్ రోడ్డు (ద) అబ్దుల్ రషీద్‌సాబు ఖాళీస్థలము.

—యస్. పార్థసారథి.
వాది అడ్వకేటు

మాటకచేరి

(2 వ పేజీ తరువాయి)

వర్తించంటే—ఇక ఈ ప్రయివేటు కాలేజీల్లో ఎంతటి క్షోభం ఏర్పడుతుందో ఊహించుకోవచ్చు.

ఐతే ప్రయివేటు కాలేజీలన్నీ యిట్లాగే తగలబడుతున్నాయా, ఒక్కొక్కరు సర్కారు యీల దశల్లోనే ఉన్నాయా— అంటే ఉండకపోవచ్చు; కానీ ఏదో ఒక విధమైన రుగ్మతమాత్రం ఉంటూనే ఉంది. కావలి జవహర్ భారతినే తీసుకోండి. పాలికేళ్ళ పాటు ఆదర్శవంతంగా నడిచిన కళాశాల అది. కొన్ని సంప్రదాయాలు సంస్కారాలు అలవర్చుకొన్న సంస్థ అది. కొన్ని విలువలను కాపాడుకొంటూ, కొన్ని ఆశయాలను అమలు జరుపుతూ వస్తున్న సంస్థ కానీ అదికూడా ఇప్పుడు సంక్షోభంలో పడిపోయింది; భవిష్యత్తు ఏ తట్టుకు పోవాల్నా అనే సందేహంలో నాలుగు బాటల కూడలిలో నిలబడి ఉంది. కాలేజీని సత్యసాయిబాబాకు సమర్పించుకోవాల్నా, రామకృష్ణ మిషన్‌కు ధారాదత్తం చెయ్యాల్నా, జెసూట్స్ వగైరా మిషనరీలకు అప్పగించాల్నా, లేక ప్రభుత్వానికి స్వాధీనం చేయాల్నా అని వల్లగిలాలు పడుతున్నారు. రెక్టార్ దొడ్ల రామచంద్రా రెడ్డిగారు తీవ్ర నిర్వేదంలో—మరొక మాటలో చెప్పకోవాలంటే 'శ్మశాన వైరాగ్యం'లో—ఉన్నట్టున్నారు. ఏదో విధంగా కాలేజీని—తాను పాలికేళ్ళు కంటికి రెప్పమాదిరి కాపాడుకున్న కాలేజీని— ఎవరికో ఒకరికి దత్తత యిచ్చెయ్యాలని ఆయన తొందరపడుతున్నారట.

అందుకు కారణాలు లేకపోలేదు. మొట్ట మొదటి కారణం— సెమిస్టర్ సిస్టం విఫలం కావడం. ఎస్. వి. యూనివర్శిటీ ప్రాంతంలోని అనుబంధ కాలేజీల్లో ఒకటిగా జవహర్ భారతిని ఎంపిక చేసి, సెమిస్టర్ సిస్టమ్ మలుపరచడానికి అనుమతిచ్చారు. అది కాలేజీ అభ్యున్నతికి అస్తిభారం కాగలదని, రేపటి 'అటానమస్'

స్థాయికి అందుకోడానికి అదొక తొలిమెట్టు అవుతుందనీ ఆశించారు. కానీ విద్యార్థులలో ఆ విధానం సగించలేదు! అందులో తమకు అన్యాయం జరగగలదని వారు అనుమానించారు. ఇంటర్నల్ వాల్యుయేషన్లో లెక్చరర్లు నిష్పాక్షికంగా ఉండగలరనే నమ్మకం విద్యార్థుల్లో కలగలేదు. అందువల్ల సెమిస్టర్ను వ్యతిరేకిస్తూ విద్యార్థులు సమ్మెకుదిగారు; కడకు సెమిస్టరుకంటే సమ్మె బలమైందని రుజువు కావడంతో ఆ ప్రయోగం నీరుగారిపోయింది. అంతటితో డి. ఆర్. గారి స్వప్నసౌధం కూలిపోవడం మొదలయ్యింది. అది కూలడం మొదలుకావాల్నేగానీ, ఇక ఆగడం అంటూ ఉండదు. దీనికితోడు కాలేజీలో— అటు అధ్యాపకుల్లోను, ఇటు విద్యార్థుల్లోనూ— క్రమశిక్షణ కొరవడుతుండడం ఆయన్ను కలవరపరచినట్లుంది. వీటన్నిటినిమించి అప్పులు. కాలేజీకి ఐదారులక్షల దాకా అప్పులున్నాయని అంటున్నారు, మరి ఎంతవరకు నిజమో!

ఈ పరిస్థితుల్లో కాలేజీని ఎవరికైనా ఇచ్చేసి చేతులు కడుక్కోవాలని డి. ఆర్. అనుకోవడం, వెంటనే లెక్చరర్లు, పాలకవర్గ సభ్యుల, విద్యార్థుల అభిప్రాయాలను సేకరించడం వగైరా తతంగాలన్నీ జరిపించారట. ఒక ప్రశ్నావళి మాదిరి యిచ్చి, అందులో సత్యసాయిబాబా మొదలు ప్రభుత్వందాకా పదిపన్నెండు సంస్థల పేర్లిచ్చి, ఏ సంస్థకు కాలేజీని అప్పగించడం మీ అభిమతమో తెలియజేయమన్నారట. రకరకాల అభిప్రాయాలు వెలువడినట్టున్నాయి. సత్యసాయిబాబావారికిచ్చేసి దణ్ణం పెట్టమనే మతవాదులున్నారట; రామకృష్ణ మిషన్‌వంటి స్వచ్ఛంద సంస్థలకిస్తే మేలుగదా – అనే మితవాదులున్నారట; ప్రభుత్వానికివ్వాలనే అమితవాదులున్నారట; ఎవ్వరికీ యివ్వబల్లేదు, ఇట్లానేఉండాలనే స్థితివాదులూ ఉన్నారట.

ఐతే ఇదంతా ఆయ్యేదే పనేనా? ప్రభుత్వానికొక్కదుగదా, సాక్షాత్తూ ఆ దేవుడే వచ్చి గట్టుకొని డి. ఆర్. గారి యింటిముందు చేతులుజోడించి అర్థించినా, ఆయన కాలేజీని వదులుకునే ప్రసక్తి ఉండబోతుందా అని అనుమానించే అనుభవజ్ఞులూ లేకపోలేదు.

ఏదేమైనా, జవహర్ భారతిని ప్రభుత్వానికిగానీ, మరేదైనా సంస్థకుగానీ అప్పగించాలని పాలకవర్గం తీర్మానించిందట. అంతటి అవసరం ఉందా; ప్రస్తుత సంక్షోభాన్ని, ఆర్థికదుస్థితిని ఎదుర్కొని పరిష్కరించడంకంటే ఇట్లా పలాయనం చిత్తగించడం మంచిదా?—అనే ప్రశ్నలున్నాయి. సెమిస్టర్ ఈ ఏడు విఫలమైతే అయింది; పైఏటికి ప్రయత్నించవచ్చు గదా? డబ్బు ఇబ్బందులు తీర్చడానికి ప్రభుత్వసహాయమో, లేక ఏదైనా సంస్థ సహకారమో అర్థించవచ్చుగదా? ఇరవై ఐదేళ్ళు ఆదర్శవంతంగా నడిపిన సంస్థను ఇప్పుడు ఏ సాయిబాబాకో అప్పగించేసి, కాలేజీని ఆయన భజనలతో, బూడిదతో, హుమంత్రాలతో, హాంఫట్ తంత్రాలతో నింపడమేమిటి?

నిజమే. అన్నిటికంటే ఎక్కువగా ఆర్థిక సంక్షోభం కాలేజీని పీడిస్తున్నట్లు స్పష్టమవుతూంది. మరేపి ఏబాధకైనా తట్టుకొని నిలబడగలడుగానీ, ధనాభావ బాధనుమాత్రం భరించలేడు. అది మనిషిని క్రుంగదీస్తుంది, నిరాశపరుస్తుంది, నిరుత్సాహం కల్గిస్తుంది. మనిషిమీదనే అంతప్రభావం వుంటే, ఇక సంస్థమీద ఎంత ఉంటుందో మనం ఊహించుకోవచ్చు.

ఈ పరిస్థితుల్లో ప్రిన్సిపాల్ ఎం. వల్లాలిరామరెడ్డి ఒక ప్రకటనచేశారు: ప్రిన్సిపాల్‌గా తనకు యిస్తున్న అదనపు జీతం తాను వదులుకొంటున్నాననీ; ఇటీవల తన రిటైర్మెంటు విషయంలో ఆం. ప్ర. హైకోర్టు యిచ్చిన తీర్పు ననుసరించి తనజీతంబాకీని ప్రభుత్వం నిర్ణయించేదాకా తాను నెలజీతంకూడా తీసుకోనని ఆయన రెక్టారుకు తెలియజేశారు. ఐతే ఇంతమాత్రాన్నే ఇబ్బందులన్నీ తొలగిపోతాయని కాదనుకోండి; ఏమైనా అదొక ఉదారవైఖరి.

సర్లే ఇంతకూ జవహర్ భారతిని పరాధీనం చెయ్యని తప్పనిపరిస్థితే ఏర్పడితే, ప్రభుత్వపరం చెయ్యడమే సముచితం. అందుకు అధ్యాపకుల్లో అధికసంఖ్యాకులు సుముఖంగా ఉన్నట్టున్నారుకూడా.

డి. ఆర్. గారూ! మీరు తాత్కాలిక నిర్వేదంతో ఏనిర్ణయానికి రావద్దు. సంక్షోభం ఉంటే ఎదుర్కోండి. అంతేగానీ పలాయనవాదులు కావద్దు. ఒకవేళ కాలేజీని పరాధీనం చెయ్యక తప్పని పరిస్థితే అయితే—అవునోకాదో నిర్ణయించుకోవల్సింది మీరు, మీ కమిటీ, మీలెక్చరర్లు— అప్పుడు కాలేజీని ప్రభుత్వానికి అప్పగించండేగాని, బాబాలకు భజనరాయుళ్ళకూ యివ్వి, ఇన్నేళ్ళూ మీరు నెలకొల్పిన సత్సంప్రదాయాలను మీరే గొంతునులిమి భూస్థాపితం చెయ్యకండి.

అది జవహర్ భారతి కథ అయితే, మన వి. ఆర్. కాలేజీ కమామిషు మరింత అధ్వాన్నం దయనీయంగావుంది. పిల్లకాయలను అదుపులోపెట్టే శక్తియుక్తులు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుబ్బారావుగారికి ఏకోశానా లేవని ఒకటికివందసార్లు రుజువైంది.

దాదాపు రోజూ ఏదోఒక్కరచ్చ గలభా తప్పడంలేదు. అమధ్య ఒక అధ్యాపకురాలి కుర్చీలో బ్లేడు పెట్టారట ఎవరో తుంటరిపిలకాయలు. అపని చేసిందెవరైందీ తెల్చుకోలేక, గోటితో పొయ్యేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకొని, నానారభసా చేశారు. మొన్నటి అక్టోబరు పరీక్షల్లో జరిగిన రచ్చలు అన్నీ యిన్నీకావు. కాపీ కొట్టేవార్ని పట్టుకునే దిక్కులేకపోగా, పట్టుబడినవారిమీద చర్యతీసుకునే నాథుడూ లేడు. పైగా ఫలానా లెక్చరరు రిపోర్టిచ్చాడని విద్యార్థులకే చెప్పడం, ఆ విద్యార్థులు లెక్చరర్ను చుట్టుముట్టి ఘెరావ్ చెయ్యడం, దబాయించడం జరిగాయి. ఇంకొక సీనియర్ లెక్చరర్ను ఒక విద్యార్థి డిస్మిస్ చేయిస్తానంటూ బెదిరించాడట.

—ఇవన్నీ ఏమి తెలియజేస్తున్నాయి? ఎవరి అసమర్థతవల్ల ఈ కాలేజీ ఇంత అధ్వాన్నంగా తయారైంది? విద్యార్థులు గలభా చెయ్యకుండావుండరు. చేస్తారు. కానీ దాన్ని అదుపులో వుంచాల్సినబాధ్యత ప్రిన్సిపాల్‌ది. ఏపరిస్థితినైనా ఎదుర్కొనే ధైర్యం, ఎటువంటి పరిస్థితిలోనైనా సంస్థను నిర్వహించగల నాయకత్వ లక్షణం ప్రిన్సిపాల్‌కు వుండాలి. దురదృష్టవశాత్తు అవి బొత్తుగా లేనివారు వి. ఆర్. కాలేజీకి ఒకటిన్నర సంవత్సరంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గావున్నారు. అందువల్ల, యాభయ్యేళ్ళ చరిత్రగలిగిన కళాశాల, ఈజిల్లాలో విద్యారంగానికి మూలస్తంభం అనదగిన కళాశాల, అబందర రాజ్యమైపోయింది; చిచ్చుల చిడిగా విశృంఖలంగా తయారైంది; అదుపూ అజ్ఞా అన్నది శూన్యమైపోయాయి. ఈమాట ఎవరికైనా బాధకల్గిస్తే కల్గించవచ్చుగానీ, ఇది వాస్తవం, కళ్ళముందు కనబడుతున్న వాస్తవం. ఒక్కసారి కాలేజీ ఆవరణంలోకి తొంగిచూస్తే తెలిసిపోతుంది – బండారం! ఈ ఒకటిన్నరేళ్ళలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గారు ఘనంగా సాధించిందేమైనా ఉందంటే, అది విద్యార్థుల్లోను, సిబ్బందిలోనూ క్రమశిక్షణారాహిత్యం అవధులు మీరడం ఒక్కటే.

తన అసమర్థతను నిర్ద్వంద్వంగా నిస్సంశయంగా నిరూపించుకున్న సుబ్బారావుగార్ని ఇంకా ఎంతకాలం వి. ఆర్. కాలేజీ భరించాల్నో తెలియదు. ఇప్పటికే ఒకటిన్నర సంవత్సరం అయింది. ఐనా ఆ పోస్టులో ఇన్‌చార్జినే ఉంచడంలోని రహస్యం ఏమిటో మనబోంట్లకర్థంకాదు! ★

1% ప్రత్యేక తగ్గింపు

15-12-77 నుండి 31-12-77 వరకు ఒక రూపాయకు 0-15 పైసలు తగ్గింపు అవ్వబడును.

మా బెడ్‌షీట్లు, దోమతెరలు, చీరలు, లుంగీలు ప్రసిద్ధిగాంచినవి.

ఎమ్మిగనూరు చేనేత సహకార వస్త్ర విక్రయశాల

రాయవరపు శంకరయ్య అండ్ సన్సు

క్లాత్ మర్చంట్సు - ఫోన్ : 188

ట్రంకు రోడ్డు – నెల్లూరు.

14-12.77 తేది జరిగిన

బెనిఫిట్ స్కీము డ్రాలో గెలుపొందినవారు

స్కీము నెం. 15 డ్రా నెం. 12, గెలుపొందినవారి నెం 161- యం. యల్ నరసింహం, స్టోన్‌హౌస్‌పేట-నెల్లూరు.

స్కీము నెం. 16, డ్రా నెం. 7, గెలుపొందినవారి నెం 115- చెరుకుపల్లి కరుణ కుమారి, మస్తాను గోపాలరావు వీధి, నెల్లూరు.

స్కీము నెం. 17, డ్రా నెం. 4, గెలుపొందినవారి నెం 165, బేబర్ల వెంకటరావు, చెమ్మూరు, గూడూరు తాలూకా.

18 వ గ్రూపు మొదటి డ్రా త్వరలో జరుపబడును. కొద్దిమెంబర్లు మాత్రమే ఖాళీ వున్నవి. వెంటనే మెంబర్లుగా చేరండి.

సింహపురి సమస్యలు

(6 వ పేజీ తరువాయి)

ఉదాహరణకు— టౌను, మురికికూపం దుర్గంధభూయిష్ఠం, పబ్లిక్ పాయిఖానా అయిపోతూందని మునిసిపాలిటీని విమర్శిస్తాం. నగరాన్ని శుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉంచవలసిన బాధ్యతను మునిసిపాలిటీ సక్రమంగా నిర్వర్తించలేకపోయినప్పుడు ఈ విమర్శ తప్పదు. ఐతే ఆ మురికికూపం చేసింది ఎవరు? దుర్గంధభూయిష్ఠంగా తయారుచేస్తున్నదెవరు? వీధులను బహిరంగప్రదేశాలను పబ్లిక్ పాయిఖానాలుగా మారుస్తున్నదెవరు?—ఈ ప్రశ్నలు వేసుకుంటే మనలోని పౌరస్పృహ మేల్కొంటుంది.

మునిసిపాలిటీవారు అక్కడక్కడా పబ్లిక్ మరుగుదొడ్లంటూ కట్టించారు. వాటికి అయిన ఖర్చెంత? – అన్నదటుంచినాం. వాటిని ఎంతమంది ఉపయోగిస్తున్నారు?—అని ప్రశ్నించుకొందాం. వీధుల్లో ఎక్కడబడితే అక్కడ మూత్రవిసర్జన చెయ్యడం మనకు సర్వసాధారణమైపోయింది. అది ఎంత సిగ్గుమాలినపనో మనం గుర్తించడంలేదు! మలవిసర్జనసరే, చెప్పనేఅక్కర్లేదు. ఎక్కడ కొంచెం మరుగుస్థలం దొరికినా, 'సిక్సుసాయ'కు పోవడం మామూలు విషయంగావుంది. మరీ రైల్వేలైనైతే—దుర్భరం దుస్సహం ఆ దృశ్యం. అసలు రైల్వేవాళ్ళయినా ఎందుకు పట్టించుకోరో అర్థంకాదు. రైల్వేలైనుమీద మలవిసర్జనచేసే వార్ని నలుగుర్ని పట్టుకొని కేసులుపెడితే చాలు; ఎక్కడదొంగలక్కడే గప్‌చుప్ అయిపోతుంది.

టౌను పెరిగేకొద్దీ పొలాలుకూడా ఇళ్ళ స్థలాలవుతున్నాయి; వాటిలో కొత్తయిళ్ళు లేస్తున్నాయి. ఐనా పొలాలను చిరకాలంగా పాయిఖానాలమాదిరి ఉపయోగించుకొంటున్నవాళ్ళుమాత్రం తమ అలవాటు మార్చుకోరు. సెక్కెమిట్ట, దర్గామిట్ట, బాలాజీనగర్ వగైరా ప్రాంతాలలో ఇట్లాంటి దృశ్యాలు నిత్యదర్శనాలు.

ఇల్లుదిమ్మి వీధిలో పారేస్తుంటారు మహాతల్లులు. పైగా 'ముదనష్టపు మునిసిపాలిటీ, వీధి దిమ్మిందిన పాపాన పోలేదమ్మా!' అని మెటికలు విరుస్తారు. ఇదీ మన పౌరస్పృహ! అమెరికావంటి విదేశాల్లో సిగరెట్టు ముక్కలను సైతం వీధుల్లో వెయ్యరట. చైనాలో అయితే ఈగ దోమ కూడా కనబడదట. అంతటి పరిశుభ్రత మనకు వెయ్యేళ్ళకైనా వస్తుందని ఆశిస్తే అదీ దురాశే అవుతుంది. కానీ కనీసం వళ్ళుగట్టుకొని వీధులను బహిరంగ ప్రదేశాలను మురికికూపాలు చెయ్యడం, మలమూత్రాదులతో దుర్గంధం చెయ్యడం— అంతవరకైనా మానుకుంటే మనం, మన ఊళ్ళు కొంతైనా బాగుపడతాయి. వి. ఆర్. కాలేజీ హాస్టలు ఎదాళం చర్చి కాంపౌండులో వున్న ఫిషరీస్‌కాలనీవారి 'ట్యాంక్' చూడండి. దాని మెట్టు ఒక్కొక్కటీ వంద పాయిఖానాలతో సమానం. ఎంత అసహ్యంగా, ఎంత జుగుప్సాకరంగా ఉంటుందో ఆ దృశ్యం!

ఇటువంటి ఉదాహరణలు ఎన్నయినా ఇవ్వవచ్చు. టౌనంతా ఒక్కసారి కలయదిరిగితే, 'పాయిఖానాకాని చోటు భూస్థలమంతా వెదికిన దొరకదు'-అనకతప్పదు. ఇట్లాంటి వెతాఖారాలు వీధుల్లో లోపే అమ్మకాలిక ఎవరూ ఏర్పాట్లు తీసుకోలేరు. అది మానసికంగా నైతికంగా రావల్సిన మార్పు. కానీ పబ్లిక్ స్థలాలను పాయిఖానాలుగా ఉపయోగించే ప్రబుద్ధులను మునిసిపాలిటీవారో, పోలీసువారో పట్టి చూస్తే ఫలితం ఉండవచ్చు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్రవిసర్జన నేరం, శిక్షార్హం— అని జనానికి తెలియజేసే ప్రయత్నం జరగడంకూడా అవసరం. పోనీ, మలవిసర్జనైనా నిషేధించండి-మూత్రాన్ని నిషేధిస్తే మొరార్జీ కోపగిస్తాడనుకొంటే!

ఇళ్ళకు నంబరుప్లేట్లు-వీధులకు పేర్లు

ఇళ్ళకు ఎనామిల్ నంబరుప్లేట్లు, వీధులకు నేమ్‌బోర్డులు వెయించాలని శ్రీ బి. సుధాకరరెడ్డి ఒక్క సూచన చేస్తున్నారు:

మునిసిపాలిటీ అనే బ్రహ్మపదార్థం ఒకటి విక్రమ సింహపురంబనందు ఈ నెల్లూరు నగరంలో ఉందాలేదా అనే సందేహం కొందరు బిజ్ఞానుపులకు అప్పుడప్పుడూ కలగక తప్పదు. అటువంటి సందేహానికి దారితీసే కారణాలు శతకోటి ఉండవచ్చు. ఎనామిల్ ఇంటి నంబరు ప్లేట్లు లేకపోవడం అన్నది అటువంటివాటిలో కేవలం ఒకానొకటిమాత్రమేనని మనవిచేస్తున్నాను.

నెల్లూరుటౌన్లో ఏ ఇంటినైనా చూడండి. ఒక్కయింటి మోహానయినా ఎనామిల్ నంబరుప్లేటు అనేదికనిపిస్తే, మీరేటట్టు పెడితే అట్టు! ఉండవానికి అన్ని ఇళ్ళకూ ఏదోఒక నంబరు లేకపోలేదు. అయితే ఏ బొగ్గుముక్కతోనో సుద్దముక్కతోనో గీచిన ఆనంబరు చెరిగిపోయైనా ఉంటుంది, లేదా చెదిరిపోయైనా ఉంటుంది నెల్లూరులో వార్డునంబరు ఇంటినంబరు కొండగుర్తుగా చేసుకొని ఇల్లు కనిపెట్టాలంటే, తలప్రాణం తోకకొస్తుంది.

అదే ఎనామిల్ బోర్డువుంటే, ఏ ఇంటి అడ్రసయినా సులువుగా తెలుసుకోవచ్చు! ఎనామిల్ బోర్డులన్నవి ఇప్పుడు చిన్నచిన్న పట్టణాల్లోనూ, పెద్దపెద్ద పంచాయితీల్లోనూ సర్వసాధారణమైపోయాయి. కానీ కోటీశ్వరాపాయల బడ్జెట్టున్న నెల్లూరు మునిసిపాలిటీకి మాత్రం ఇది అందుబాటు కాకుండా పోవడం చిత్రం! శ్రీ నాగేశ్వరరావు స్పెషలాఫీసరుగా ఉన్నకాలంలో ఈ విషయమై కొంతపని జరిగింది. ఆయన ఎంతో ఓపిగ్గా టౌన్లోని వార్డుల వర్గం, ఇంటి నంబర్లను రివైజ్ చేయించారు. ప్రతి ఇంటికీ ఒక క్రమపద్ధతి ప్రకారం నంబరు యిచ్చారు. ఆ నంబర్లను ఎనామిల్ బోర్డులపై చెక్కించడానికిగాను నాగేశ్వరరావుగారు మునిసిపాలిటీలో 50 వేల రూపాయలదాకా కేటాయింపు జేశారనికూడా గుర్తు. ఆయన ట్రాన్స్‌ఫర్ కావడంతో ఆ పని అంతటితో ముగిసిపోయినట్టుంది.

నాగేశ్వరరావు తర్వాత స్పెషలాఫీసరుగా వచ్చిన వారికి ఈ నంబరుప్లేట్ల కంట్లో ఆనినట్టులేదు. ఆ నంబరుప్లేట్లు ఏమైపోయాయో, ఆ డబ్బు కేటాయింపు ఏమైందో ఆ పరమాత్ముడికే ఎరుక!

—ఇదీసూచన. ఇళ్ళకు ఎనామిల్ బోర్డులు అవసరమే; వాటితోపాటు వీధులకు 'నేమ్ బోర్డు'లు కూడా అవసరం. టౌన్లోని చాలావాలా వీధులు 'అనామకం'గా ఉన్నాయి. ఒందరికిపయం ఉంటుంది; అవి అంత సులభంగా తెల్లారేటట్లుకాదు. వీధులపేర్లయినా చెకచంగా తెలిపే అవకాశం లేకుంటే ఎట్లా? ★



మద్రాసు హోటల్ సవేరా మేనేజింగ్ పార్ట్నర్ అల్లారెడ్డి వెంకటకృష్ణారెడ్డి కుమారుడు దయాకర్, ఎస్. ఆర్. రెడ్డి కుమార్తె లక్ష్మి. వీరి వివాహం 19 తేదీ మద్రాసులో జరిగింది.

పెండ్లిండ్లు * * *

నెల్లూరు-కడప

పారిశ్రామికుడు, రాజకీయుడు, ఒడిదుడుకులెరిగిన మిత్రుడు శ్రీ గునపాటి రామకృష్ణారెడ్డి (శ్రీ జి. ఆర్. రెడ్డి) తనయ పద్మజను, కడప జిల్లా మంచిపంపల్లి శ్రీ పుట్టంరెడ్డి వెంకటశేషారెడ్డి తనయుడు వేణుగోపాల్‌కు 4 తేదీ శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం జరిగింది.

నెల్లూరు-రాజమండ్రి

కొప్పూరు తాలూకా దువ్వూరువాసి, కవి పండితుడు, వైద్యుడు విద్యాధర దువ్వూరు జానకిరామయ్య కుమారుడు; ఆంధ్ర నెల్లూరు టవున్ సర్వేయర్ శ్రీ సూర్యప్రకాశరావు తమ్ముడు; సింగరేణి కాలరీస్ అసిస్టెంటు ఇంజనీరు, బుద్ధిమంతుడు రమేష్‌చంద్ర ప్రసాదరావుకు (ఎ. ఎం. ఐ. ఇ., ఎ. ఎం. జి. పి. ఇ.); రాజమండ్రి అడిషనల్ జిల్లా సెషన్సు జడ్జి శ్రీ కోట గోవిందరావు కుమార్తె సీతాలక్ష్మికి బి. ఎ., 26 తేదీ రాజమండ్రిలో వివాహం జరిగింది.

నెల్లూరు-మద్రాసు

నెల్లూరు అడ్వొకేటు, స్నేహశీలి, శాస్త్రీయ సంగీత కోవిదుడు, తన హాస్యసంభాషణా చాతుర్యంతో బార్ అసోసియేషన్ను నిత్యం రసవత్తరం చేసే సరదా మనిషి శ్రీ ఎం. గోపాలాచారి కుమార్తె రమకు; మద్రాసు ఐ. ఒ. బి. అసిస్టెంటు జనరల్ మేనేజరు శ్రీ. టి. ఎస్. భాష్యం కుమారుడు పద్మనాభన్‌కు 1 తేదీ పాండురంగ అన్నదాన సమాజంలో వివాహం జరిగింది.

నెల్లూరు-తిరుపతి

ఔత్సాహికులు, నిబద్ధగల లెక్కల టీచరు, సి. ఎ. ఎం. హైస్కూలు అసిస్టెంటు హెడ్మాస్టరు శ్రీ మేలనాటూరు చంద్రశేఖరం తమ్ముడు, సి. పి. డబ్ల్యు. డి. జూనియర్ ఇంజనీరుగా అస్సాంలో పని చేస్తున్న జగదీష్‌కు; తిరుపతి పి. డబ్ల్యు. డి. అసిస్టెంటు ఇంజనీరు శ్రీ బి. బి. నరసింహం కుమార్తె, అంటే కావలి సీనియర్ న్యాయవాది శ్రీ ఎం. వెంకటనారాయణయ్య దౌహిత్రి ఉమాకుమారి బి. కాం. కు గత 27 తేదీ తిరుపతిలో వివాహం జరిగింది.

గూడూరు పెండ్లి

బోధనలో, క్రమశిక్షణ కాపాడడంలో పేరెన్నికగన్న ఆదర్శోపాధ్యాయుడు, జి. వ. హైస్కూలు రిటైర్డ్ హెడ్మాస్టరు శ్రీ గుర్రం రాధాకృష్ణయ్య పుత్రిక సీతాదేవికి, గూడూరు-స్వర్గీయ ఓ. అశ్వత్థ నారాయణయ్య పుత్రుడు నాగేశ్వరశర్మకు గత 27 తేదీ తిరుపతిలో వివాహం జరిగింది.

ముత్తుకూరు పెండ్లి

ముత్తుకూరు కాలనీలిగినరెడ్డి శ్రీ కాకుటూరు రాఘవరెడ్డి మనుమరాలు, శ్రీ దయాసాగరరెడ్డి కుమార్తె కృష్ణప్రియకు; ముత్తుకూరు-శ్రీ ఈదూరు పట్టాభిరామరెడ్డి కుమారుడు రామమోహనరెడ్డికి గత 20 తేదీ వి.ఆర్ హైస్కూలులో వివాహం జరిగింది.

తిరుపతి కమీషనర్

నెల్లూరీయుడు, కమ్యూనిస్టు, తియ్యని స్నేహితుడు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ శ్రీ వై. బి. రమణారెడ్డి తనయ వత్సలకు; చిత్తూరు జిల్లా జడ్జి శ్రీ సి. నారాయణరెడ్డి తనయుడు అనంత పద్మనాభరెడ్డికి 11 తేదీ తిరుపతిలో వివాహం జరిగింది.



వాసిలి, వాసిలిశెట్టి వెంకటరమణయ్య కుమారుడు శ్రీధర్ ఎం. ఎస్‌సి. (అగ్రి), హైదరాబాదు-గద్దలూరు మల్లికార్జునరావు కుమార్తె ఉమ. వీరి వివాహం గత 20 తేదీ హైదరాబాదులో జరిగింది.

బాపట్ల వివాహం

సౌత్ ఆఫ్రికాలోని స్వస్థానీయుడు, నరసపూర్ సబ్ జడ్జి శ్రీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుమారుడు, ఒకప్పాలోని బైరాయ్‌లో మెడికల్ ఆఫీసరుగా వున్న డాక్టరు సతీష్‌కు; బాపట్ల తాలూకా నరసాయపాలెం శ్రీ కాకుమాని పావయ్య చౌదరి కుమార్తె భవానీదేవికి గత 20 తేది రాత్రి బాపట్లలో వివాహం జరిగింది.

అనుకున్న నక్షత్రం తుఫాను కాలి పోగా, వాయిదా పడకుండా మరొకచోట నిర్విఘ్నంగా జరిగిన పెండ్లి ఇది. *

సినిమా

(9వ పేజీ తరువాయి)

న్నారు. అంతే హెచ్చుతక్కువ 20 లక్షలు వసూలు చేసి ఇవ్వవచ్చునన్నమాట ఈ కార్యక్రమాల్లో పాల్గొనే నటీనటులు, సాంకేతికజ్ఞులు తమఖర్చులు తామే భరించుకొంటారు. ఈ బృందంలో దాదాపు 200 మంది ఉంటారు.

మనవాళ్ళేకాదు, బొంబాయి తారలు కూడా ఇదేవిధంగా వీధుల్లోపడి విరాళాలు వసూలు చేస్తున్నారు.

అంతా బాగానేవుంది. దేశం వివత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు సినిమాతారలు నిర్లిప్తంగా, నిమ్మకు నీరెత్తినట్లు వుండి పోకుండా, 'నేనుసైతం భువనఘోషకు వెర్రిగొంతుక విచ్చిమోశాను'నిపించు కొనడం సంతోషించదగిన విషయమే. కానీ ఈ విధంగానేనా తమ ఔదార్యం ప్రదర్శించుకోవడం? ఇట్లా జనంనుండి వసూలుచేసిన విరాళాలు జనానివా, సినిమా పరిశ్రమవా? జనంలో తమపట్ల వున్న మోజును, వ్యామోహాన్ని, వెర్రిని ఇట్లా ఎక్స్‌ప్లాయిట్ చెయ్యడం, తద్వారా డబ్బు వసూలు చెయ్యడం తప్ప, ఇది దాతృత్వం అనిపించుకొంటుందా? రు100ల టిక్కెట్టు కొన్నవాడు స్థానికంగా ఏవో ఒత్తిళ్ళకు పలుకుబళ్ళకు మొహమాటాలకు లొంగి వుంటాడు. రు 10 ల టిక్కెట్టు కొన్నవారు వ్యామోహాలలో కొనవచ్చు. ఏదైనా ఆ విరాళం అతని పేరుమీదుగా జమకాదు. అతను సినిమావాళ్ళనుచూచి ఆనందించే 'సినిమాపిచ్చివాడు'గానే వుండిపోతాడు; అతని డబ్బు సినిమావారి ఖాతాలోపడి, తుఫానునిధికిచేరి, వారి ఔదార్యానికి నిదర్శనంగా నిలుస్తుంది.

నటులు ఈ కార్యక్రమాలకు తమ కాలాన్ని వ్యయం చేస్తున్నారు; శ్రమను భరిస్తున్నారు. మంచిదే. కానీ వారు పేదలేకాదు, ఒక్కొక్కరు ఒక్కోలక్ష విరాళం యివ్వగల స్తోమతవున్నవారు. లేదా కృష్ణ మాదిరి తమ ఆదాయంలో పదోవంతు విరాళంగా యిచ్చినా, లక్షలు దానం చేసినవారు కాగలరు. అదేమీ లేకుండా ఒకప్రాంతానికి చెందిన ప్రజలనుండి డబ్బు వసూలుచేసి, ఇంకో ప్రాంతానికి సహాయంచెయ్యడం ఏమి సబబు? అటువంటి వసూళ్లు యిప్పటికే ప్రభుత్వాధికారులు, రాజకీయపార్టీలు, సంఘసేవా సంస్థలు చేస్తున్నాయి. సినిమావారుకూడా అదే చెయ్యాల్నా? తమ పరిశ్రమనుండి, తమ నటులనుండి, సాంకేతికజ్ఞులనుండి, నిర్మాతలనుండి, వివిధ సంస్థలనుండి హెరాళంగా విరాళాలు వసూలుచేసియిస్తే ఎంతబాగుంటుంది? ఇప్పటికైనా ఈ వీధి దండకాలతోపాటు, పరిశ్రమలోని ప్రతి ఒక్కరూ తమవంతువిరాళం యివ్వాలనే నియమం పెట్టుకోవడం మంచిది. ★

గ్రంథసమీక్ష

(4 వ పేజీ తరువాయి)

84 వ పేజీ ఫుట్‌నోట్‌లో నగ-సల-నలగణాలను, లస-లజ-లన-గణాలుగా వ్యవహరించడం మరింత సూచించబడింది. దీనిప్రకారం మాల మొదటిగణం నలం కాక, లనం కావాలని చెప్పబడినట్లుంది. ఏది అన్న పక్షానా చదువరు లూహించగలరు. మరొక సంగతి, ఎందుకని నిసర్గ గణాలకు గురువులు కలిసినప్పుడొకవిధంగా, లఘువులు కలిసినప్పుడొకవిధంగా పై ఫుట్‌నోట్లు సూచనను బట్టి యేర్పడతాయి.

మల- గయ అవుతుంది.
మర- గమ అవుతుంది.
ఇట్లనే-
మలగ- గయగ అవుతుంది.
మగల- గమల అవుతుంది.

ఈపద్ధతి యెంతటి అవ్యవస్థకు దారి తీస్తుందో తద్జ్ఞులకు మాత్రమే విదితం. వీరికంతా కారణ మేమిటంటే విషయ పరిజ్ఞానం సర్గా లేకుండా ఏవో కొన్ని కొత్త సూచనలు చెయ్యాలన్న ఉబలాటం మాత్రమే.

ప్రౌఢచారు పద్యాలకు ఉదాహరణలుగా తన సొంత పద్యాలను రచించి చేర్చారు. అవి మన లాక్షణికుల పద్యాల వలె లక్షణంచెప్పే లక్ష్య పద్యాలవంటివి కావు.

"మదముణా యేనుగ వెళ్ళుతున్నవలనే మత్తేభ విక్రీడితా"- ఇటువంటి పద్యాలు తెలుగుపద్యాలకు లక్ష్యాలుగా పద్యంపేరు వచ్చేటట్లు చేకూర్చారు. చాలా పద్యాలకు ఇంగ్లీషు అనువాదంకూడాచేసి చేర్చారు. "తరలలోచన తోటలోవల తారసిల్లిన రీతిగా"-దీనికి ఇంగ్లీషనువాదం: "Like a fair eyed maid roaming within the garden." ఇలాంటి అనువాదాలు భాషాపరంగా ఇంగ్లీషువారికు సహకరించవచ్చు. ఛందస్సుతో పనిబడ్డ అనువాదాలుమాత్రం కావు.

న భ హ భ
తరల—లోచన—తోట—లోవల—
ర స వ
తారసి— ల్లినరీ — తిగా

అని యీరీతిగా గణవిభజన చూపడం ప్రౌఢచేసిన improved division అయితే దీన్ని వృత్తాలనుంచి తొలగించవలసివుంటుంది. వృషభగతిరీతి సప్త మాత్రావృత్తి (3+4) లో నడుస్తున్నమాట నిజమేగాని అట్లగూడ పూర్తిపాదం ఏర్పడదు. పోనీ ప్రౌఢచారచేసిన విభజన మాత్రాభాగాల పద్ధతిప్రకారం సరిగావుందా అంటే అదీలేదు. ఇట్లా చెప్పాలి—

న భ హ భ
తరల—లోచన—తోట—లోవల
హ భ హ గ
తార— సిల్లిన— రీతి— గా

ఇది ముత్యాలసరాల ఛందస్సుకు సన్నిహితమేగాని యిది మాత్రాగణబద్ధంకాక అక్షరగణబద్ధమై వున్నసంగతి ఛందోవిదులు గుర్తించగలరు. అసలు పద్యాన్ని ఎట్లా విభజించినా వస్తుస్థితి ఒకటే; నడక ఒకటే. తరళ పద్యానికి 19 అక్షరాలు వుంటాయని, 4-7-9-12-14-17-19 సంఖ్యగల అక్షరాలుమాత్రం గురువులై వుంటాయి (తక్కినవి లఘువులు) అని చూపా లక్షణం చెప్పవచ్చు. అందువల్ల నడక మారదు. వృత్తాలకు నిసర్గగుణాలు చెప్పి విభజించడం శాస్త్రీయమైన పద్ధతి మాత్రమే. దాన్ని అతిక్రమించి చేసి అవధారం కాదుగాని అన్నివృత్తాల లక్షణాలను ఈవిధంగా మార్చడంవల్ల మరొక విధమైన శాస్త్రసంధిని నియమించవలసి వుంటుంది. అంటే త్రిశ, చతురస్ర, ఖండ, మిశ్రగతులపద్ధతిని ప్రవేశపెట్టాలి. అదీ ఒక శాస్త్రపద్ధతేగాని, అభిరుచి పద్ధతి కాదు. కాబట్టి ఒక సంప్రదాయాన్ని కాదనుకొన్నప్పుడు మరింత సులభమైన మార్గాన్ని అన్వేషించాలి. అవి మరింత విస్తృతపరిధిలో ఉపయోగ రకా-

దార (41...
పాట ఎర్రన .
ముందు కానవాలటి
మర్మ, మధురాక్కరలు ఎ.
నన్నయభట్టు ఒక్కడే వాడాడని కాపి. నమ్ముతున్నట్లు 43 వ పేజీ ఫుట్‌నోట్సులో వ్రాయబడ్డది.

మహాక్కరలో మొదట సూర్యగణం వచ్చేచోటకు రెండోచోటగాని, నాలుగో చోటగాని సూర్యగణం వచ్చేచోటని- అని మహాక్కరను రెండుగా చెప్పకం తప్పు. ఈమార్పు కన్నడ ఛందస్సంప్రదాయం నుండి వచ్చిన ఒక విశేషమేగాని ఇందువల్ల పద్యభేదం ఏర్పడదు. అట్లాయితే మధ్యాక్కర యతి హెచ్చునుబట్టి గతిభేదం కల్గుతున్నందున అదికూడా రెండురకాలు కావలసివస్తుంది. కాగా చ్యాను పొరపడ్డట్లు అక్కరలు ఆరు కాదు, ఐదుమాత్రమే (అప్పకవేకాదు లాక్షణికులందరూ అక్కరలు ఐదనే చెప్పారు) అల్పాక్కరకు రెండుగాని మూడుగాని యింద్రగణాలు, ఒక చంద్రగణం వస్తుందని చ్యాను చెప్పడం పొరపాటు; కచ్చితంగా మొదట రెండు ఇంద్రగణాలే వుంటాయి.

(ఇంకావుంది) ★

ప్రకృతి విలయం

(4 వ పేజీ తరువాయి)

ఎటుచూచినా జలమయం...
ఎటుచూచిన బీభత్సం...
దిక్కులేక దంకేక...కృష్ణపు
జనమరణం...
ఎందుకు కలిగింది ఈ మహాపాత విపత్తు?
ఎందుకు విసిరింది విధి
పిడికాటుల ఈ నేలపై?

ఎన్నటికి ఆగుతాయి ఈ ఆర్తనాదాలు?
ఎన్నటికి నిలుస్తాయి ఈ హాహాకారాలు?
ఏనాటికి అంతమవుతుంది
ఈ శోకాంధకారం?
ఏనాటికి ముగుస్తుంది ఈ పల్లకాటి
అధ్యాన్నశకం?
ఎప్పుడు అవుతుంది మా తెలుగుసీమ
వంటసీమగా?
ఎప్పుడు అవుతుంది మా తెలుగుసీమ
వెలుగుసీమగా?
ఎప్పుడు...? ఎప్పుడు...? ఎప్పుడు...?

★

పెరుగు రామకృష్ణ

కాలం స్తంభించిపోయిన కపటరాత్రి
ప్రకృతి కాళియమర్దన చేసిన
ప్రళయరాత్రి
జలమయంచేసి ఎందరో జనుల
ప్రాణాలు తీసిన ప్రచండరాత్రి
ఎందరో అబలల ఆర్తనాదాలతో,
మరెందరో మనుష్యుల భీకరగర్జనలతో,
పాపపుణ్యము లెరుగని పసివారి
'పిలుపుల' గుట్టలతో,
తనవారేమయ్యారో తెలియక,
తానెందుకు బ్రతకాలో అర్థంగాక,
భవిష్యత్తు ఒక భయంకర 'పిశాచ'లా
కన్పిస్తుంటే,
మూగగా విలపించే ఎన్నోజీవితాల
ఆక్రందనలతో,
నిలవడను నీడలేక నిరాశ్రయులై
ఎవరికివారే ఏడ్చే ఏడ్పులతో,
ఆ ప్రళయ ప్రచండ కాళరాత్రి
తెల్లవారింది...,
మానవత్వంకల ప్రతిమనిషి
గుండెను కలచివేసింది.

★

జిల్లావార్తలు

(2వ పేజి తరువాయి)

విష్యుటీ డైరెక్టర్ డాక్టర్ మాల్‌రెడ్డి, కోవూరు సెరికల్చురు అసిస్టెంటు డైరెక్టరు డాక్టర్ బి సుబ్బయ్య, కావలి అసిస్టెంటు డైరెక్టరు డాక్టరు కె. ఆర్. కె. వి గర్లరావు; జిల్లా క్యాటిల్ బ్రీడర్స్ అసోసియేషను అధ్యక్షుడు శ్రీ బెజవాడ సుందరరామరెడ్డి వగైరాలంతా ఉపన్యసించారు.

కోటపాళెంతం రోడ్లు

గూడూరు నుండి దావాపు వదవోరు గ్రామాలగుండా తూపిలిపాళెం వరకు పోయే రోడ్డు; ఓటి - గున పాడుపాళెం రోడ్డు-తక్కళితో ఈ రెండు రోడ్లను ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖనుండి రోడ్లు భవనాలశాఖ క్రిందకు మార్చిందని చెప్తూ, అతిముఖ్యమైన ఈరోడ్ల అంశస్తును పెంచినందుకు శాసనసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

రాపూరు విద్యాసదస్సులు

అధికార లాంఛనంగా ఏర్పాటైన విద్యాసదస్సులు ఒకటి రాపూరులో, రెండవది కలిచేడులో గత 18 నుండి 30 తేది వరకు ఉపాధ్యాయులతో జరిగాయి.

రాపూరు సదస్సును జూనియర్ కాలేజి లెక్చరరు శ్రీ ఎం. ఓబులనాయుడు ప్రారంభించగా; ఆర్. వి. శాస్త్రి, ఆర్. వి. వి. కృష్ణమూర్తి, జి. లక్ష్మణరావు, టి. గురుస్వామిశెట్టి, ఎం. జనార్దనరావు, కె. వి. రమణయ్య, ప్రిన్సిపాల్ శ్రీ రాజగోపాల్, డి. ఇ. ఓ. శ్రీ నారసింహారెడ్డి ప్రభృతులు ఉపన్యసించారు. ఈ క్యాంపులో 78 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆఖరురోజు శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సభ జరిగింది.

కలిచేడు సదస్సు హెడ్మాస్టరు శ్రీ వి. కొండయ్య అధ్యక్షతన జరిగింది. ఉపన్యాసకుల్లో కొత్తమొహాలు కనపడలేదు. ఈ క్యాంపులో 83 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పువ్వులవారి పాళెం హరిజనుల ఆందోళన

ఉదయగిరి తాలూకా గొట్టిగుండాల మజరా పువ్వులవారిపాళెం హరిజనులు, తమను గ్రామస్తులు అన్నివిధాల హింసిస్తున్నారని, అణచివేస్తున్నారని నేరుగా హోంమంత్రి చరణ్‌సింగ్‌కు ఒక నివేదిక పంపుకున్నారట. జిల్లాలోకాని, రాష్ట్రంలో కాని వీరి మొరాలకించేవారు లేరనో, అదు కానేవారు లేరనో-పాపం ఢిల్లీకి విన్నవించుకున్నారు! దీన్నిబట్టి ఇదేదైనా రాజకీయ వ్యవహారమా అనే అనుమానం కల్గుతున్నది.

అనంతవరం సంచార తపాలాఫీసు

కోవూరు తాలూకా అనంతవరం సంచార పోస్టాఫీసును కావలి ఇన్‌స్పెక్టరు శ్రీ కె. మాణిక్యరావు గత 26 తేదీ ప్రారంభించారు. కరణాలు మునసబులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ★

జనవాణి

(3వ పేజి తరువాయి)

వాస్తవాన్నిమాత్రం చెప్పకానితీరదు. తుఫాను బాధితులకు నిర్విరామంగా నిరువమానంగా సేవచేస్తు వారిలో మొట్టమొదట చెప్పుకోవలసింది ఆర్. ఎస్. ఎస్. ను. వాళ్లదీక్ష అజంతిత మైంది, అనన్యసామాన్యమైంది!

ఇటొక మహాయజ్ఞం, పంద్రపాకెట్లలు నిర్మించడంకంటే గొప్పపని ఇది. ఇది జాతి పునర్నిర్మాణం. మనిషికి హృదయం ఉందని నిరూపణ కావల్సిన సమయం ఇది. ఆ హృదయం మానవత్వంతో నిండిందని రుజువుకావల్సిన తరుణమిది. డబ్బు కాదు శాశ్వతం; మనిషిచేసే మంచిపని శాశ్వతం. మనిషిలోని మంచితనం శాశ్వతం.



నిరవలూరు కాలేజి స్టూడెంట్సుయూనియన్ సెక్రటరీగా ఎన్నికైన ముదివర్తి, శ్రీ కాటి వెంకటరమణారెడ్డి కుమారుడు
సుకుమార్ రెడ్డి IIIrd B. Com

ఈ శాశ్వతకీర్తిని నెల్లూరుజిల్లా దనిరాలు కూడా ఆర్జించు కొని, ఈ దారిద్ర్య మట్టంలో గమపాత్రను దుఃఖోచితంగా నిర్వర్తించగలరని ఆశిస్తున్నాము.

నెల్లూరు —పెల్లకూరు రవీంద్రరెడ్డి

స్వర్గీయ వేమారెడ్డి సుశీలమ్మ

మరణం : 8-12-77 చెర్లోపాళెం

అమ్మా!

చిన్నతనంలోనే తండ్రి చనిపోతే ఆ బాధను దిగమ్రింగి మా బ్రతుకులు బాగుపడేందుకు ప్రయత్నం చేశావు. నేను చదువులో పైకి వస్తూవుంటే ఉప్పొంగిపోయ్యావు. నన్ను నీలాంటి మరోతల్లి, కళామతల్లి అయిన కావలి జవహర్ భారతిలో చేర్పించి చదువుకొనిరా నాయనా అని ఆశీర్వదించి పంపావు. ఆ కళామతల్లి నాకు శాస్త్రో, కూస్తో, చదువు సభ్యత సంస్కారం నేర్పించి మళ్ళీ నీకు అప్పగించింది.

ఎవ్వరూ నాగురించి ఆలోచించకపోతే నీవే చొరవతీసుకొని నీవు అనుకున్న విధంగా ధైర్యంగా నా పెళ్ళిచేసి ఆనందించావు. నన్నొక మనిషిని చేశావు. సంతానం కలిగితే సంతోషపడిపొయ్యావు. అహో రాత్రులు నా భార్యాబిడ్డల్ని గురించే ఆలోచించావు. నీ ఆరోగ్యాన్ని గురించి ఆవగింజంత శ్రద్ధతీసుకోలేదు. నాకు, నా భార్యాబిడ్డలకి ఆవగింజంత దెబ్బతగిలితే అల్లాడిపొయ్యావు. అర్థరాత్రి వచ్చి అన్నం కావాలమ్మా అంటే అన్నం వండిపెట్టావు. చిరుతిండి అడిగితే లేదనకుండా నోరారా పెట్టావు. ఏమీలేకపోతే పాలల్లో మిగడతీసి చక్కెర కలిపి నోట్లో వేశావు. కాళ్ళు నొప్పి అమ్మా అంటే కాళ్ళుఒత్తి కాళ్ళకు సున్నం వేశావు. నా సుఖంకోసం నువ్వు ఎన్ని కష్టాలయినా సంతోషంగా అనుభవించావు.

నిద్రలేచిందిమొదలు భగవంతుడా, భగవంతుడా అని ప్రాధేయపడేదానివి. అప్పుడప్పుడు దేవుడిని మరచి మా సుఖసంతోషాలకోసం ప్రాకులాడేవు. అలాంటప్పుడు నీమీద నేను కోప్పడితే, ఈ బాధ నీకు వద్దమ్మా అంటే నీవు విన్పించుకోలేదు. మా స్వార్థంకోసం నీ బ్రతుకును త్యాగంచేశావమ్మా!

ఎప్పుడూ ఆశ్రమాలంటూ, స్వాములంటూ, భాగవత రామాయణాలంటూ అందులోనే గడిపావు. దేవాలయంలో పూజ ఆలశ్యంగా జరిగితే నీ ప్రాణం గిజగిజలాడేది. దేవాలయం కట్టించాలని ప్రయత్నం చేశావు. నీ కోరికప్రకారం దేవాలయంపని జరుగుతూవుంది. ఆదేవాలయం అందంగా వుండాలి. అందులో పటం పెట్టాలా? విగ్రహం పెట్టాలా? విగ్రహం పెడితే ఆ దేవుడికి ఎలా పూజ జరగాలి? నీకు 24 గంటలు దేవుడిదేసమస్య!

నేను మద్రాసువెళ్తూ నా బిడ్డను నీకు అప్పగించి జాగ్రత్తమ్మా, త్వరగా వస్తానని చెప్పితే అట్లే వెళ్ళిరానాయనా అన్నావు. నీ బిడ్డలు ఎవ్వరూ నీ దగ్గర లేనిసమయంలో కడసారిచూపులైనా లేకుండా, ఏమీ చెప్పకుండా, ఎవ్వరికీ తెలియకుండా సంతోషంగా ఐదు నిముషాలలోనే ప్రాణం పోయిందని చెప్తున్నారు. నేను మద్రాసునుండి పరుగెత్తివచ్చిచూస్తే నువ్వు నిద్రపోతున్నావు. లేదు నాయనా మీ అమ్మ మరణించింది అంటున్నారు బంధువులు.

లేదు, మా అమ్మ చనిపోలేదు, మా అమ్మ ఇంట్లోతిరుగుతూనేవుంది. అందర్నీ పలకరిస్తూనేవుంది. అమ్మ నాకు తినడానికి తేవడానికి వంటయింట్లోకి వెళ్ళింది. ఇది నిజం, అది నిజంకాదు అన్నారు, నా చుట్టు వున్నవారు, నేను నమ్మలేదు.

కానీ

అనేకసంవత్సరాలుగా వేకువజామున 4 గంటల నుండి దేవుడి గదిలో నుండి అమ్మ చేస్తున్న గీతాపారాయణం ఆవేళ విన్పించలేదు. పెద్ద పెద్దంగా అరుస్తూ అందర్నీ పిలిచే పిలుపు విన్పించలేదు. అప్పుడనిపించింది మా అమ్మ చనిపోయిందని. ఇల్లు మూగపోయింది. కానీ ఎటుచూసినా అమ్మ కన్పిస్తూనేవుంది. ఈ బాధను నేను మర్చిపోగలనా? ఈ జన్మలో తీరని సమస్య అది.

ఊరు ఊరంతా "పుణ్యాత్మురాల"న్నారు. అటువంటి చక్కనైన మరణం నూటికి, కోటికి ఒక్కరికే వస్తుందన్నారు. ఇంకా ఏమేమో అమ్మను పొగిడేస్తున్నారు.

అమ్మని సంసారబాధల్లోనుండి తప్పించి ఆమెకు మనశ్శాంతి కలిగించే ప్రయత్నంలో వున్నాను. నా కొడుకు ముద్దుగా "నాయనమ్మా!" అని పిలుస్తుంటే, ఆ పిలుపువిని ఆమె చిరునవ్వు నవ్వుకుంటూవుంటే ఆ నవ్వుచూస్తూ ఆనందించాలని కోర్కెలు: నేవాడిని.

కాని, నాకు మా అమ్మ ఆ అవకాశం ఇవ్వలేదు.

కాని, అర్థం ఏమిటో తెలుసా?

"ఆ తల్లికి తగ్గ తనయుడవుకాదురా. వేయిజన్మలెత్తినా ఆమె ఋణం తీర్చుకోలేవు. నీ జీవితాంతం ఆ బాధను నువ్వు అనుభవించు" అని దేవుడు నాకు పెట్టిన శాపం.

అమ్మా!

నీ శరీరంలో అణువణువు మాకోసం శ్రమించింది. నీవు మాకోసం చేసిన శ్రమలో అవగింజంత భాగంకూడా నేను నీకు చెయ్యలేదు. నన్ను మన్నించమ్మా! నీవు లేని ఈ ఇంట్లో నేనుండలేను. నీ జ్ఞాపకాలు నేను మరవలేను.

వేయిజన్మలెత్తినా నీ ఋణం తీర్చుకోలేని నీ తనయుడు

నీ ఆత్మకు శాంతిని చేకూర్చుమని భగవంతుని ప్రార్థిస్తూ—

—నిరంజన్

చెర్లోపాళెం - 9-12-77.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)